జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 11 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 307 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

## హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,జనవరి 10(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది.

## సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ

అహ్మదాబాద్,జనవరి 10(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు.


# శ్రద్ధాంజలి



## శ్రీమతి ఏడుదొడ్ల సంపత్‌కుమారి గారు

తేది: 1.1.2026 గురువారం మ॥ 3.23 ని॥లకు శ్రీమతి ఏడుదొడ్ల సంపత్‌కుమారి గారు పరమపదించినారని తెలుపుటకు చింతిస్తున్నాము. మీరు లేరు అన్న మాట మా శ్వాసకు అడ్డు తగులుతోంది. మా జీవితాలలో వెలుగులు నింపి, మా అభివృద్ధికై అహర్నిశలు శ్రమించి, మా భవిష్యత్తుకై బంగారు బాట వేసిన మీరు భౌతికంగా మాకు దూరమైనా మీ మధురస్మృతులు ఎన్నటికీ మరువలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

### పెద్దకర్మ

తేది: 11.02.2026 ఆదివారం రోజున మధ్యాహ్నం 12.00 గం॥లకు
శ్రీ పళని కన్వెన్షన్, సర్వే నెం.9, గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన, పీర్జాదిగూడ
నుండి పర్వతాపురం వెళ్ళు రోడ్డు, హైదరాబాద్-500039 నందు
పెద్దకర్మ సహపంక్తి భోజన కార్యక్రమం జరుగును
సెల్: 9866661476/77/78

బాధాతప్త హృదయాలతో..

భర్త
**ఏడుదొడ్ల జగన్‌మోహన్‌రెడ్డి**

కుమారులు-కోడలు
**ఏడుదొడ్ల రాజశేఖర్‌రెడ్డి-శృతి రెడ్డి**

మరియు కుటుంబ సభ్యులు

కర్షక్ ప్రింటర్స్ యాజమాన్యం- ఉద్యోగులు, శ్రామికులు - ఆప్తులు

# సంపాదకీయం

## పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఒఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఒఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది. తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఒఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఒఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఒఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఒఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

## దగ్గుమందుపై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

కంట్రోల్ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆల్మంట్- కిడ్ సిరప్ వినియోగాన్ని వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. పిల్లలకు అలర్జీ, జ్వరం, ఆస్తమా వంటి సమస్యలకు ఆల్మంట్ - కిడ్ సిరప్‌ను వినియోగిస్తుంటారు. అయితే ఈ సిరప్‌లో విషపూరితమైన ఇథలీన్ గ్లైకాల్ కలుషితమై ఉన్నట్లు గుర్తించారు. కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుంచి వచ్చిన రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ డ్రగ్ కంట్రోల్ ఈ మేరకు హెచ్చరికలు జారీ చేసింది.

## భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. జనగామ జిల్లా కేంద్రంలో ఒకే రోజు రూ.8 లక్షల రూపాయల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పక్కదారి పట్టించిన ఘటన బయటకు రావడంతో లోకాయుక్త సుమోటోగా కేసు నమోదు చేసింది. భూ భారతిలో జరిగే కుంభకోణానికి సీసీఎల్ఏ టెక్నికల్ టీమ్ సహకరిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాంతో సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ కమిషనర్, ఐజీ, మీ సేవ కమిషనర్, జనగామ జిల్లా స్టాంపులు రిజిస్ట్రేషన్ల అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

### రెండు సంవత్సరాలుగా పట్టణాలను

# సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు.ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

### మేడారం జాతరలో పక్కాగా

# వైద్య సౌకర్యం



మొదటిపేజీ తరువాయి..

వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఞాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గిరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

మొదటిపేజీ తరువాయి..

ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైళ్లు.. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి.ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది.

### వరుసగా రెండోరోజూ

# పెరిగిన రద్దీ

మొదటిపేజీ తరువాయి..

చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది.

## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

మొదటిపేజీ తరువాయి..

చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు.

## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

మొదటిపేజీ తరువాయి..

మార్చ్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ




ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

## ఇరాన్ సంక్షోభంతో ఎగుమతులపై ప్రభావం

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక పరిస్తితి మందగించింది. మరోవైపు అమెరికా హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ కరెన్సీ విలువ దారుణంగా పడిపోయింది. దీంతో విదేశీ ఆహారోత్పత్తుల దిగుమతులపై ఇస్తున్న సబ్సిడీని ఇరాన్ ఎత్తివేసింది. ఈ నేపథ్యంలో ఇండియా నుంచి ఇరాన్ కు ప్రీమియం బాస్మతి బియ్యం ఎగుమతులు నిలిచిపోయాయి. ఇరాన్ కు ఎగుమతి చేయాల్సిన బాస్మతి బియ్యం భారత గోడౌన్లలోనే నిలిచిపోయింది. దాదాపు రూ.2,000 కోట్ల విలువైన బియ్యం ఎగుమతులు నిలిచిపోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయంలో ఇరాన్ నుంచి స్పష్టమైన హామీ ఇస్తేనే బియ్యం ఎగుమతులు సాధ్యమవుతాయి. ఇండియాలో పండే ప్రీమియం బాస్మతి బియ్యం ఎక్కువగా ఇరాన్ కు ఎగుమతి అవుతుంది. పంజాబ్, హరియాణా రాష్ట్రాలు అత్యధికంగా బాస్మతి బియ్యం పండిస్తున్నాయి. ఇటీవలి కాలంలో డాలర్ తో పోలిస్తే ఇరాన్ కరెన్సీ రియాల్ విలువ అత్యల్ప స్థాయికి పడిపోయింది. దీంతో అక్కడి ప్రభుత్వం ఆహార పదార్థాల దిగుమతులకు ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేసింది. ఇదే సమయంలో ఇండియా.. ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించింది. అయితే, ఇరాన్ మాత్రం ఇండియా నుంచి మెడిసిన్స్, టీ పౌడర్, బాస్మతి రైస్ వంటివి దిగుమతి చేసుకుంటూనే ఉంది. ఇండియా నుంచి అత్యధికంగా బాస్మతి రైస్ దిగుమతి చేసుకునే దేశం ఇండియానే. ప్రతి ఏటా 12 లక్షల టన్నులు.. అంటే.. రూ.12,000 కోట్ల విలువైన బియ్యాన్ని ఇరాన్ దిగుమతి చేసుకుంటుంది. కానీ, తాజా పరిస్తితుల నేపథ్యంలో కొద్ది రోజులుగా ఇండియా నుంచి ఎగుమతులు ఆగిపోయాయి.

**CHANGE OF NAME**

I, **Abdul Rauf S/o Abdul Khader** (New Name), Previously called **Abdul Rauf Alias Abdul Rauf Quader S/o Abdul Quader** (Old Name), R/o H.No.3-4-74, Momin Mohalla, Zaheerabad Town & Mandal, Sangareddy (Dt), TS-502220 have abandon the use of my former name of **Abdul Rauf Alias Abdul Rauf Quader S/o Abdul Quader.** Hereafter in all records, deeds and writings and in all proceedings, dealings and transitions, private as well as upon all occassions whatsoever use and sign the name of **Abdul Rauf S/o Abdul Khader.**

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 11 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 307 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:11 PM. దిన ఆనందాది యోగము : పద్మ యోగము , ఫలితము: ఐశ్వర్య ప్రాప్తి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

**అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం**

**వాషింగ్టన్,జనవరి 10(ప్రజాజ్యోతి):** అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్

మిగతా1 2లో..

## ఇరాన్ సంక్షోభంతో ఎగుమతులపై ప్రభావం

**భారత్ నుంచి నిలిచిపోయిన బాస్మతి రవాణా**

**న్యూఢిల్లీ,జనవరి 10(ప్రజాజ్యోతి):** ఇరాన్ లో నెలకొన్న సంక్షోభం భారత బియ్యం ఎగుమతులపై పడింది. ప్రస్తుతం ఇరాన్ అంతర్యుద్ధంతో ఉడుకుతున్న సంగతి తెలిసిందే. ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం

మిగతా 2లో..




## రాష్ట్రాల ద్రవ్యలోటు

# పరిమితి పెంచండి

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

**ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి**

- హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి
- బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న భట్టి




**న్యూఢిల్లీ,జనవరి10(ప్రజాజ్యోతి):** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయనతెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర–రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల

మిగతా 12లో..

## వైద్యులు సామాజిక బాధ్యత

# మరవ వద్దు

**సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి**

## ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి




**హైదరాబాద్,జనవరి10(ప్రజాజ్యోతి):** ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను

మిగతా 12లో..

## దగ్గుమందుపై నిషేధం

**హైదరాబాద్,జనవరి 10(ప్రజాజ్యోతి):** ప్రజలకు తెలంగాణ డ్రగ్

మిగతా 2లో..

## భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలు

**విచారణకు లోకాయుక్త ఆదేశం**

**హైదరాబాద్,జనవరి 10(ప్రజాజ్యోతి):** భూ భారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై విచారణకు లోకాయుక్త ఆదేశించింది. సుమోటోగా కేసు నమోదు చేసి, సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. భూభారతి చట్టాన్ని వాడుకుని ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్న అక్రమార్కులపై

మిగతా 2లో..




## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

**చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి**

**మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి**

**వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్**



**న్యూఢిల్లీ,జనవరి 10(ప్రజాజ్యోతి):** మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం

మిగతా 2లో..



## ఉద్యోగులకు ప్రమాద బీమా

### ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల బీమా

### సుమారు 5.14 లక్షల మందికి లబ్ది

**హైదరాబాద్, జనవరి 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ నిర్ణయాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు , వారి కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూర నుంది. ఒక ప్రకటనలో డిప్యూటీ సీఎం

మిగతా 12లో..

## మేడారం జాతరలో పక్కాగా

# వైద్య సౌకర్యం

- భక్తులకు తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక
- జాతరలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా మెడికల్ క్యాంపులు
- వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్,జనవరి10(ప్రజాజ్యోతి):** మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి

మిగతా 2లో..



## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

**రూ.2.58 కోట్లు కొల్లగొట్టిన సైబర్ మోసగాళ్లు**

**ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు**

**హైదరాబాద్, జనవరి 10(ప్రజాజ్యోతి):** పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ.2.58 కోట్లు

మిగతా 12లో..

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

**దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు**

**న్యూఢిల్లీ,జనవరి 10(ప్రజాజ్యోతి):** ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు అతి సమీపంనుంచి కాల్చి చంపారు. ఈ ఘటన

మిగతా 12లో..

## వరుసగా రెండోరోజూ

# పెరిగిన రద్దీ

### హైదరాబాద- విజయవాడ మధ్య వాహనాలు బారులు

### ప్రత్యామ్నాయ రూట్లలో వెల్లాలని పోలీసుల సూచన

### సికింద్రాబాద్‌లో సంక్రాంతి పండగ రద్దీ

**హైదరాబాద్, జనవరి10(ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్–విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷–లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు

మిగతా 2లో..



## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

**హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్**

**హైదరాబాద్, జనవరి 10(ప్రజాజ్యోతి):** ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్–విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. ఛైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

మిగతా 2లో..

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను

# సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్




- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం
- నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం

**హైదరాబాద్,జనవరి 10(ప్రజాజ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన

మిగతా 2లో..

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సరిత తిరుపతయ్య భేటీ

**గద్వాల జనవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని జెడ్పి మాజీ చైర్‌పర్సన్,గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య శు



క్రవారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు,రానున్న మున్సిపల్ ఎన్నికలపై తీసుకోవాల్సిన చర్యలు,ప్రజాసమస్యల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ భేటీలో గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖర్ రెడ్డి,గోన్పాడ్ శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## బూడిదైన ఇల్లు ధైర్యం నింపిన ఖాకీ చేతులు

### - ఖాకీ గుండెల్లో కరుణౌ బీద కుటుంబానికి వన్ టౌన్ పోలీసుల భరోసా, ఇన్స్పెక్టర్ అప్పయ్య మానవతా చొరవ

**మహబూబ్‌నగర్, జనవరి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
మహబూబ్‌నగర్ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగిన అగ్నిప్రమాద ఘటనలో బీద మహిళ కృష్ణవేణి కుటుంబం సర్వస్వాన్ని కోల్పోయింది. భర్త ఆంజనేయులు గతంలో మృతి చెందడంతో కృష్ణవేణి కూలి పనులు చేస్తూ అద్దె ఇంట్లో జీవనం సాగిస్తోంది. ఆమెకు 9వ తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నాడు. శనివారం ఉదయం దేవునికి దీపం పెట్టి పనికి వెళ్లిన కృష్ణవేణి గైర్హాజరీలో, ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో ఆమె నివాసం నుంచి అకస్మాత్తుగా పొగలు, మంటలు చెలరేగాయి. ఇరుగుపొరుగు వారు వెంటనే అప్రమత్తమై పోలీసులకు, అగ్నిమాపక



సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందగానే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తమ సిబ్బందితో కలిసి తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని అగ్నిమాపక సిబ్బంది సమన్వయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోయినా, ఇంట్లో ఉన్న బట్టలు, వంట సామాగ్రి, ఇతర గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయి బూడిదయ్యాయి. బాధిత కుటుంబ పరిస్థితిని గమనించిన ఇన్స్పెక్టర్ అప్పయ్య మానవతా దృక్పథంతో స్పందించి, కట్టుకునేందుకు బట్టలు, నెల రోజుల పాటు తినేందుకు సరుకులు, వంట చేసుకునేందుకు అవసరమైన పాత్రలను డీఎస్పీ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఖాకీ గుండెల్లో దాగి ఉన్న ఈ కరుణకు జిల్లా ఎస్పీ దరావత్ జానకితో పాటు స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సబ్‌ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## వీడిన హత్య కేసు మిస్టరీ

### అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని అంతమొందించారు

**గద్వాల జనవరి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**
ఈనెల 4న,గట్టు మండలం మొసల్ దొడ్డి అటవీ ప్రాంతంలో జరిగిన హత్య కేసులో నిందితుడ్ని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు.శనివారం గద్వాల సర్కిల్ పోలీస్ స్టేషన్




లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గద్వాల డీఎస్పీ వై.మొగులయ్య వివరాలు వెల్లడిండించారు.గట్టు మండలం బల్గెర గ్రామానికి చెందిన తిమ్మప్ప అన్న భార్య సువార్తమ్మతో మిట్టదొడ్డి గ్రామానికి చెందిన అబ్రహంతో అక్రమ సంబంధ కొనసాగుతుంది.అక్రమ సంబందానికి తిమ్మప్ప అడ్డు వస్తుండటంతో అబ్రహం పథకం ప్రకారం ముసల్ దొడ్డి శివారులో తిమ్మప్ప,అబ్రహంలు కలిసి మద్యం సేవించారు.ఈ క్రమంలో తిమ్మప్పను అబ్రహం రాయితో కొట్టి చంపి పరారయ్యాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున గట్టు ఎస్ఐ కెటిమల్లేష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేయగా,అందులో భాగంగా శనివారం ఉదయం నిందితుడు అబ్రహంను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో గద్వాల సీఐ టంగుటూరి శ్రీను,గట్టు ఎస్ఐ కెటిమల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## బాసు హనుమంతు నాయుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పూడూరు గ్రామ యువకులు

**గద్వాల ప్రజా జ్యోతి జనవరి 10:**
బిఆర్ఎస్ పార్టీ పూడూరు గ్రామ యువకులు గద్వాల బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంజి,నరేంద్ర,ఈరన్న, నారాయణ,మోహన్, బిచూపల్లి,పరుష,వెను, తిరుపతి,అఫ్సర్,వీరన్న, వెంకట్రములు,తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు గుర్తింపు పొందవచ్చు

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జనవరి 10 (ప్రజా జ్యోతి):**
క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి



గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి రానించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను సైతం ఎమ్మెల్యే అభినందించారు. క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి



వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన

### 750 మందిలో 150 మందికి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ

### మహబూబ్‌నగర్ ఫస్ట్--వందేమాతరం ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహణ, ఐఐటి లక్ష్యంగా 50 రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరం

**మహబూబ్‌నగర్, జనవరి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే దిశగా మహబూబ్‌నగర్ జిల్లాలో మరో కీలక అడుగు పడింది. మహబూబ్‌నగర్ ఫస్ట్, వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షకు అపూర్వ స్పందన లభించిందని మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. జిల్లాలోని 17 మండలాల ప్రభుత్వ పాఠశాలల నుంచి 750 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకావడం గమనార్హమన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వంత నిధులతో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక శిక్షణ శిబిరానికి అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయడమే లక్ష్యంగా ఈ స్క్రీనింగ్




పరీక్ష నిర్వహించినట్లు వివరించారు. ఎంపికైన 150 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా, 50 రోజులపాటు పూర్తి రెసిడెన్షియల్ విధానంలో ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని మాడ్రన్ స్కూల్‌లో నిర్వహించిన ఈ పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. ప్రతి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఐదుగురు విద్యార్థులు చొప్పున హాజరుకావడం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఉన్న పోటీ సామర్థ్యం, ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులు సరైన మార్గదర్శకత్వం లభిస్తే జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించగలరన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు గుండా మనోహర్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం ద్వారా గణితం, సైన్స్, లాజికల్ థింకింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టితో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఐఐటీలో సీటు సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. శిక్షణ కాలంలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం, పరిశుభ్రమైన వసతి సదుపాయాలు, క్రమశిక్షణతో కూడిన విద్యావాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. ఇలాంటి అవకాశాలు కల్పించడం ద్వారా సామాజిక సమానత్వం పెంపొందడంతో పాటు జిల్లాలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే ఆలోచన ఉందన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాన్ని రెండవ పట్టణ సీఐ ఈజాజుద్దీన్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. స్క్రీనింగ్ పరీక్షను వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, సొంబూపాల్ రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# ఉపాధి హక్కుపై దాడి.. బీజేపీ కుట్రలు

### మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోంది : డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, జనవరి 10 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2005లో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రస్తుత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తీసుకొచ్చి ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తోందని, కాంగ్రెస్ హయాంలో అమలులోకి వచ్చిన అనేక ప్రజా అనుకూల చట్టాలను ఈ ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని విమర్శించారు. కోవిడ్ సమయంలో ఉపాధి హామీ పథకం కోట్లాది కుటుంబాలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. గతంలో ఈ చట్టం ద్వారా ఏడాదికి 100 రోజుల పని హక్కు ఉండేదని, ప్రస్తుతం కేంద్రం బడ్జెట్ కేటాయిస్తేనే పని లభించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీల్లో మాత్రమే పనులు జరిగేలా మార్పులు చేశారని, గ్రామసభ నిర్ణయాల స్థానంలో ఢిల్లీ నిర్ణయాలు అమలవుతున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం సరికాదని




స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథవిధిగా కొనసాగించి పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి 30 వరకు జిల్లాలోని 423 గ్రామాల్లో పర్యటించి గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారని, అందులో భాగంగా వచ్చే నెల 8న లక్ష మందితో మహబూబ్‌నగర్ నుంచే భారీ సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో టీజీఎంఎఫ్‌సీ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితతో పాటు చంద్రకుమార్ గౌడ్, వినోద్ మార్, ఎన్.పీ వెంకటేశ్, దుష్యంత్ రెడ్డి, లింగం నాయక్, సీజే బెనహర్, సాయిబాబా, రాములు యాదవ్, రాజేందర్ రెడ్డి, అజ్మత్ అలీ, ఫయాజ్, శేఖర్ నాయక్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

**మల్దకల్ జనవరి10(ప్రజా జ్యోతి డివిజన్):**
గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మ వెంకటేశ్వర స్వామి వారిని తన జన్మదినం సందర్భంగా బాసు హనుమంతు నాయుడు కుటుంబ సతి సమేతంగా





దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామివారి ఆశీస్సులను పొందారు.అనంతరం బాసు శ్యామల హనుమంతు నాయుడుని ఆలయ చైర్మన్ ప్రహ్లాద్ రావు శాలువాతో ఘనంగా సత్కరించారు.దేవాలయ ప్రాంగణంలో బాసు హనుమంతు నాయుడు అభిమానుల మధ్య పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి,సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వెయ్యలేదని అక్కసుతో ధాన్యం కొనుగోలు నిలిపివేత

- **20 రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద నిరీక్షణ**
- **పక్క గ్రామ కేంద్రానికి ధాన్యాన్ని తరలింపు**
- **అధికార పార్టీ నాయకుల బెదిరింపుతో మధ్యలోనే తూకం నిలిపివేత**
- **దిక్కు తోచని స్థితిలో రైతులు కేంద్రం వద్ద నిరీక్షణ**
- **మద్దతు తెలిపి నిరసన చేపట్టిన బీ=ూ పార్టీ నాయకులు**

**కొల్లాపూర్ జనవరి 10 ప్రజా జ్యోతి:**
ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయలేదని నెపంతో కొనుగోలు కేంద్రం వద్ద వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతును ఇబ్బందులకు గురిచేసిన సంఘటన పానుగల్ మండల పరిధిలోని షాగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన రైతు తెలుగు మద్దిలేటి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటున్నాడనిపండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు వెళ్లినప్పటికీ కొనుగోలు చెయ్యకుండ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేశారని 20 రోజులుగా కొనుగోలు కేంద్ర వద్దనే ధాన్యాన్ని ఉంచడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితం పక్క గ్రామమైన షాగాపూర్ తాండకు ధాన్యాన్ని సొంత ఖర్చులతో తరలించడం జరిగిందని అక్కడ కూడా ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అధికార పార్టీ నాయకులు కొనుగోలు చేసే నిర్వాహకులను






బెదిరించి తూకం చేస్తుండగా మధ్యలోనే తూకాని నిలిపివేశారని అన్నారు విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతయ్య, సుధాకర్ యాదవ్,బాలస్వామి, నాగేంద్రం కేంద్రం వద్దకు వచ్చి రైతులకు మద్దతు నిలిచి ధాన్యాన్ని తూకం చేసే వరకు అక్కడే ఉండి తూకాని మొదలు పెట్టించారుఅనంతరం డిపిఎం,ఏపీఎం లు కేంద్రం దగ్గరకు వచ్చి మైచర్ పేరిట తూకాన్ని మధ్యలోనే నిలిపివేశారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రెండు వడ్ల సంచులు తీసుకొని వెళ్ళి కలెక్టర్ కుఅదనపు కలెక్టర్ కు ఐకెపి నిర్వాహకులపై పిర్యాదు చేశారుకక్ష్య సాధింపులో భాగంగానే ధాన్యం కొనుగోలు చెయ్యలేదని ఐకెపి బుక్ కీపర్ రాజకీయాలు చేస్తున్నాడని వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని అదనపు కలెక్టర్ కాళ్లు మొక్కుతూ రైతు మద్దిలేటి తల్లి బుచ్చమ్మ వేడుకున్నదివెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## రాష్ట్ర స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీలకు విద్యార్థులు ఎంపిక

**కేటిదొడ్డి జనవరి10(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ఆంగ్ల ఉపాధ్యాయ సంఘం (ఈ ఎల్ టి ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలభవనంలో



నిర్వహించిన జిల్లా స్థాయి ఆంగ్ల ఉపన్యాస పోటీల్లో కేటీ దొడ్డి మండలం చింతలకుంట ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సీనియర్ విభాగంలో శృతి, జూనియర్ విభాగంలో యాసిన్ బాషా లు చక్కటి ప్రతిభ కనబరిచి



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్ఎం భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా గైడ్ టీచర్ రబియా బస్రీ,జీహెచ్ఎం భాస్కర్ లను పీఆర్టీయు టీఎస్ కేటీ దొడ్డి మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు అభినందించారు.

## శ్రీనివాస్ రెడ్డిని కలిసిన వివేకానంద యూత్ సభ్యులు

### ఉత్సవాలకు రావాలని ఎస్ఆర్ఆర్‌కు పిలుపు



**రాయపర్తి, జనవరి 10 ప్రజా జ్యోతి :** మండలంలోని కాట్రపల్లి గ్రామ స్వామి వివేకానంద యూత్ వ్యవస్థాపక సభ్యులు ముద్రబోయిన శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు చెన్నబోయిన కుమారస్వామి ప్రధాన కార్యదర్శి అందే వెంకట మల్లయ్య ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగాజనవరి 12న గ్రామంలో నిర్వహించే స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని శ్రీనివాస్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజు, మహేశ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

### - మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డుల్లో గెలుపే లక్ష్యం - ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





**పరకాల, జనవరి 10,(ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షమ పథకాలే పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ గెలుపు పూర్తిగా కార్యకర్తల చేతుల్లోనే ఉందని, పాత--కొత్త అనే తేడా లేకుండా అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని పేర్కొన్న ఎమ్మెల్యే, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేపడితే సస్పెన్షన్ చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. పరకాల పట్టణానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని తెలిపారు. ఇప్పటికే టీయూఎఫ్ఐడీసీ నిధులతో పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయన్నారు. గత పాలకులు అభివృద్ధి పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు, మున్సిపల్ ఎన్నికల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్ట్



**పరకాల, జనవరి 10,(ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణంలో ద్విచక్ర వాహనాల దొంగతనంతో పాల్పడుతున్న యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం ఉదయం పరకాల అంబేద్కర్ బొమ్మ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన వ్యక్తిని ఆపి పరిశీలించారు. అతడు నడుపుతున్న స్పెండర్ ప్లస్ బైక్ నంబర్ టీ 03 జుఖీ 8733గా గుర్తించారు.విచారణలో అతడు పరకాల పట్టణం శ్రీనివాస కాలనీకి చెందిన మంద అరవింద్ (22)గా పోలీసులు గుర్తించారు. జల్సాలు, మద్యానికి అలవాటు పడి డబ్బులు అవసరం ఎక్కువ కావడంతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.ఇటీవల పిట్టవాడ్లో ఒక ఇంటి ముందు నిలిపి ఉన్న హీరో స్పెండర్ ప్లస్ ద్విచక్ర వాహనాన్ని దొంగిలించిన ఘటనపై చెక్క శ్రీనివాస్ (పిట్టవాడ) ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్: 09/2026, సెక్షన్ 305 (బి) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.బైక్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్సై పవన్ మరియు సిబ్బందిని పరకాల సీఐ క్రాంతి కుమార్, ఏసీపీ సతీష్ బాబు అభినందించారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో 'సెయింట్ థెరిస్సా' విద్యార్థికి ప్రథమ స్థానం



**ఆత్మకూరు, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో చదువుతున్న విద్యార్థి మిరియాల చరణ్, కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటాడు. మిరియాల చరణ్ తన గైడ్ టీచర్ సనిష్ కె. సజీవ్ మార్గదర్శకత్వంలో "ఇన్-హౌమ్ వేస్ట్ అవాయిడ్ బకెట్ కంపోస్ట్ మేకరు అనే వినూత్న ప్రాజెక్టును ప్రదర్శించాడు. గృహ వ్యర్థాలను తగ్గిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే ఈ ప్రాజెక్ట్ న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుని మొదటి బహుమతిని పొందారు. ఈ సందర్భంగా విద్యార్థి మిరియాల చరణ్‌ను సెంట్ థెరిస్సా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్, గైడ్ టీచర్ సనిష్ కె. సజీవ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షంచారు. రాష్ట్రస్థాయి పోటీలో పాఠశాలకు ఖ్యాతి తీసుకురావడంతో విద్యార్థి ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

## చిన్నపిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

### వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 10, (ప్రజా జ్యోతి) :** వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్ లకు పాల్పడుతున్న నిందితులను కాజీపేట్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసి పట్టుకోవడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 28న తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ పైన నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడైన 5 నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంఘటనలో బాలుడి తండ్రి కన్నా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట్, టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారించగా నేర స్థలంలో లభించిన ఆధారాలతో శనివారం ఉదయం మళ్ళీ చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేద్దామని ప్రయత్నిస్తున్న నేరస్తులైన పెద్దపల్లి జిల్లాకు చెందిన కొడుపాక నరేష్, వెల్పుల యాదగిరి ఇద్దరు కలిసి అద్దెకు తీసుకున్న కారులో అనుమానాస్పదంగా కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ వద్ద రెక్కి నిర్వహిస్తుండగా నిందితులను కాజీపేట పోలీసులు పట్టుకొని విచారించగా వాళ్లు 28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబు కిడ్నాప్ తో పాటుగా గతంలో నలుగురు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేసినట్టుగా ఒప్పుకున్నారు. ఇట్టి పిల్లలను వీళ్ళు పిల్లలు కలగలేని దంపతులకు అనాథాశ్రమాల నుంచి తీసుకొచ్చి ఇస్తున్నట్టుగా నమ్మబలికి డబ్బులకు అమ్ముకున్నారు.28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబుని జన్నారం మండలం లింగయ్యపల్లి గ్రామంలో, ఇదే విదంగా గతంలో ఇద్దరు నిందితులు కిడ్నాప్ చేసిన నలుగురు పిల్లల్లో 2025 ఆగస్టు లో వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్లాట్ఫాం పైన తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను మంచిర్యాల జిల్లా నస్పూర్ లో, 2023 అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం పై తల్లిదండ్రులతో నిద్రిస్తున్న మూడు సంవత్సరాల బాబును జన్నారం మండలంలో, 2025 అక్టోబర్ నెలలో మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిదురిస్తున్నటువంటి 5 నెలల పాపను మంచిర్యాలలో, 2025 జూన్ నెలలో రామగుండం రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను జగిత్యాల జిల్లాలో అమ్మినారు. ఇట్టి నేరస్తుల నేర ఒప్పుకోలు ఆధారంగా కాజీపేటలో అపహరణకు గురైన ఐదు నెలల బాబు మల్లన్నతో పాటుగా మిగతా నలుగురు పిల్లల పిల్లలను రెస్క్యూ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ఎలాంటి చట్టబద్ధ ఆధారాలు లేకుండా కొనుగోలు చేసిన దంపతులను కూడా అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. చిన్నపిల్లల కిడ్నాపకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభకనబరిచిన టాస్ఫోర్స్, కాజీపేట పోలీస్ స్టేషన్కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు.

## మీడియాపై అనుచిత వ్యాఖ్యలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

### - బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. కాళీ ప్రసాద్‌రావు డిమాండ్



**పరకాల, జనవరి 10,(ప్రజా జ్యోతి) :** పరకాల బస్టాండ్ ఆవరణలో చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించేలా నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్‌ను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. కాళీ ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. ఇటీవల అక్కడ మహిళ మృతి చెందడం బాధాకరమని, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.శనివారం పరకాల బీజేపీ పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మీడియాపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని విలేకరులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రెండేళ్ల పాలనలో పరకాల అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఆర్పి జయంత్ లాల్ కోలనుపాక భద్రయ్య పూర్ణచారి చందుపట్ల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకులు సిరంగి సతీష్ కుమార్, మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, బండి రవి ,మార్త రాజ భద్రయ్య, బాసాని సోమరాజు, రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ అహంకార మాటలు మానుకోవాలి

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**ఆత్మకూరు, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రజలు కేటీఆర్ కుటుంబాన్ని, టీఆర్ఎస్ పార్టీని ఓడించి ఇంట్లో కూర్చో బెట్టినా ఇంకా అహంకారంగా మాట్లాడడం సిగ్గుచేటని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ విమర్శించారు. అహంకారపు మాటలు కొనసాగిస్తే కేటీఆర్‌ను తరిమికొడతామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ అధ్యక్షతన కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై కొంతసేపు వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. రాజకీయాల్లో నిలదొక్కుకోవడానికి కేటీఆర్ వ్యక్తిగత దూషణలకు దిగడం దుర దృష్టకరమన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 శాతం సీట్లలో విజయం సాధించడంతో కేటీఆర్‌కు మతి భ్రమించిందని విమర్శించారు. రానున్న మున్సిపాలిటీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వెంటనే కేటీఆర్ తన అహంకారపు వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాహుల్ గాంధీకి, సీఎం రేవంత్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి ఉస్మాన్ పాషా, అచ్చ వర్ష, మచ్చ రాజేష్, మండల అధ్యక్షులు నల్ల సుధాకర్, అప్పం కుమారస్వామి, ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్, సిలువేరు రాఘవ, మడిపల్లి రాజు, మంగ రాజు, సన్నీ, ఎండి ముజాహిద్, రతన్, వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు వినయ్, ప్రవీణ్, రాజేష్, శృజన్, ఖాసీం, అర్షం మురళీ, కరీం, షరీఫ్, అమీర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## సంక్రాంతి సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సంకీర్త్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్న వారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు.సంక్రాంతి పండుగల సమయంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల అప్రమత్తత, పోలీస్ శాఖ సహకారంతోనే జిల్లా వ్యాప్తంగా నేరరహిత వాతావరణంలో శాంతియుతంగా, సురక్షతంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు.

## ఎంజీఎన్ఆర్ ఈజీఎస్‌ను నిర్వీర్యం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

### బీజేపీ-బీఆర్ఎస్ విధానాలపై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 10, (ప్రజా జ్యోతి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ వంటి పేదల ఉపాధి పథకాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. హనుమకొండ డీసీసీ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది కుటుంబాలు జీవనాధారం పొందుతున్నాయని, అలాంటి పథకాలను అడ్డుకోవడం పేదల జీవితాలతో ఆడుకోవడమేనని నాయిని అన్నారు. పథకాల పేర్లు మార్చడమే అభివృద్ధిగా చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం బీజేపీ చేస్తోందని విమర్శించారు. పనులు నిలిచిపోవడంతో కూలీలు, పేద కుటుంబాలు తీవ్ర అన్యాయాన్ని ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీకి పాత్ర లేదని, ఇప్పటికీ ప్రజలకు ఉపయోగపడే పథకాలను అడ్డుకోవడమే ఆ పార్టీ విధానంగా మారిందన్నారు. ఆర్‌టీఐ చట్టం వంటి ప్రజాప్రయోజన చట్టాలను కూడా బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బీజేపీతో పాటు బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చేసిన ద్రోహాలను ప్రతి గ్రామం, ప్రతి వార్డులో వివరించాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిజంగా అభివృద్ధి జరిగితే ఇతర రాష్ట్రాలతో పోల్చి చూపించాలని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏర్పాటు కావాల్సిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్రం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పదేళ్లు గడిచినా మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు చర్యలు లేకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమేనని పేర్కొన్నారు.ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### - కరస్పాండెంట్ శిభూపాల్





**రాయపర్తి జనవరి 10 ప్రజా జ్యోతి :** సంక్రాంతి సంబరాలలో భాగంగా రాయపర్తి మండలం కా బిట్ర పల్లి సెయింట్ మేరీస్ హైస్కూల్లో శనివారం పలు కార్యక్రమాల్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లులకు మరియు విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి మురిపిరాల గ్రామానికి చెందిన ప్రవళిక రెండో బహుమతి కాట్రపల్లి గ్రామానికి చెందిన అనూష మరియు మూడో బహుమతి కాట్రపల్లి గ్రామానికి చెందిన స్రవంతి గెలుచుకోవా జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ వేషాలతో ఆటపాటలతో భోగిమంటలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే సోమన్న పాఠశాల కరస్పాండెంట్ శిబూ పాల్ విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్లు కే వెంకట్ రెడ్డి పి రవీనా రాజ్ ఆర్ సుధాకర్ అకాడమిక్ కోఆర్డినేటర్ కె ప్రవీణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎం హరిబాబు జి ప్రసాద్ ఎం దుర్గాప్రసాద్ రమేష్ ఎం మోతిలాల్ సరిత సుజాత సరస్వతి రిజ్వాన అశ్వితి రవళి స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## వరికోలులో ఉచిత కంటి పరీక్షలు

### కళ్ల జోళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి





**పరకాల, జనవరి 10,(ప్రజా జ్యోతి):** కంటి వెలుగు పథకం స్ఫూర్తితో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి తన సొంతూరు వరికోలులో ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కళ్ల జోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 28, 2025న చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించగా, శనివారం ఆయన కుమార్తె అస్రిత రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అర్హులకు ఉచిత కళ్ల జోళ్లను పంపిణీ చేశారు.పుట్టిన ఊరికి సేవ చేయాలన్న సంకల్పంతో శ్రీనివాస్‌రెడ్డి చేపడుతున్న సేవా కార్యక్రమాలపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారస్వామి, ఉపసర్పంచ్ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రీన్ వుడ్ విద్యార్థుల ప్రభంజనం



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జనవరి 10 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు ఈనెల 7,8,9 తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో సంతోషపు నైసీ, వెన్నపురెడ్డి మధుప్రియ లు రిక్రియేషనల్ మాతెమాటికల్ థింకింగ్ అనే ఉప అంశంలో గోల్డెన్ రేషియో అనే ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి మొదటి బహుమతి పొందారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం గైడ్ టీచర్ మొగిలి ని మరియు విద్యార్థులను ఘనంగా సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ప్రధమ పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి నూతన ఆవిష్కరణలను చేసేందుకు దోహ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# 10వ నంబర్ కాలువకు గండి పడే ప్రమాదం

**గరిడేపల్లి,జనవరి 10(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం ఎల్బి నగర్ గ్రామ పరిధిలోని 10వ నంబర్ కాలువకు గండి పడే ప్రమాదం పొంచి ఉంది.కాలువ గట్టులు బలహీనంగా ఉండటంతో కాలువ గోడలకు కాంక్రీట్,మట్టి





కొట్టుకుపోయి ప్రమాదకర స్థితి నెలకొంది.కాలువ గట్టు వద్ద పగుళ్లు ఏర్పడటంతో ఏ క్షణమైనా గండి పడే అవకాశం ఉందని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గండి పడితే సమీపంలోని వ్యవసాయ పొలాలు నీట మునిగే ప్రమాదం ఉండటంతో నష్టం వాటిల్లే అవకాశం ఉ ందని వారు చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి తక్షణ మరమ్మతులు చేపట్టి కాలువను బలోపేతం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

## భారతీయ సంస్కృతిని చాటిన లిటిల్ ఫ్లవర్ పాఠశాల సంక్రాంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):** పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో భారతీయ సంస్కృతిని చాటే విదంగా సంక్రాంతి వేడుకలలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాధ్యాయులు గోదా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విద్యార్థులకు భోగి పండ్లు వేశారు.ఈ





కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు హరిదాసు, సోదమ్మ వేషధారణలో ఆకట్టుకున్నారు. విల్లలాట, గాలిపటాల ఎగరవేత, రంగవల్లుల పోటీలు నిర్వహించి సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులంతా భారతీయ సంప్రదాయ వేషధారణలో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి, ఉపాధ్యాయ బృందం సభ్యులు కళావతి, ఉమ, అర్పిత, కుసుమాంజలి, సంధ్యారాణి, స్వప్న, స్పందన, భానుచంద్రిక, కీర్తన, పావని, దీపన, అంజలి, మేఘమాల, సంతోష, శిల్ప, పూజ, రమ్య, ఐశ్వర్యలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## చైనా మంజా విక్రయాలపై ఉక్కుపాదం

### ఎస్ఐ చలికంటి నరేష్ హెచ్చరిక

**గరిడేపల్లి,జనవరి 10,(ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగను పురస్క రించుకుని గాలిపటాల ఎగరవేత లో ప్రాణాలకు ముప్పుగా మారుతు న్న చైనా మంజా దారాల విక్రయంపై కఠిన చర్యలు తప్పవని గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ స్పష్టం చేశారు.శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలోని దుకాణాలను ఎస్ఐ స్వయంగా తనిఖీ చేసి, వ్యాపారులకు స్పష్టమైన హెచ్చరిక లు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మంజా వలన మనుషులకే కాదు, పక్షులు,జంతువులు తీవ్రంగా గాయ పడుతున్నాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.సంక్రాంతి సంబరాల్లో భాగంగా గాలిపటాలను సాధారణ నూలు దారాలతోనే ఎగరవేయాల ని,చైనా మంజాను ఎట్టి పరిస్థితుల్లో నూ వినియోగించరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆంక్షలను లెక్కచేయకుండా చైనా మంజాను విక్రయించి నా,కొనుగోలు చేసినా లేదా ఉపయోగించినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ నరేష్ హెచ్చరించారు.ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు నిరంతర తనిఖీలు చేపడుతున్నా రని,సహకరించాలని ఆయన కోరారు.



# ప్రభుత్వ సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్, జనవరి 10 (ప్రజా జ్యోతి):**



కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షమ పథకాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజవర్గవ వ్యాప్తంగా మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల బొకేలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. మునగాల మండలం నరసింహుల గూడెం గ్రామ సర్పంచ్ కొంచం ఇందిరా, నరసయ్యలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ చిమిర్యాల సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొత్త



గురవయ్య, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి సిపిఎం నాయకులు ముత్యాలు సర్పంచులు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాగృతి కళాశాలలో ఘనంగా జరిగిన సంక్రాంతి సంబురాలు

**భువనగిరి,జనవరి 10(ప్రజాజ్యోతి)** స్థానిక జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈ రోజు సంక్రాంతి సంబరాలను అంగ రంగ వైభవంగ




సాంప్రదాయ వస్త్ర అలంక రణాలతో కనుల విందు చేసారు.రంగవల్లుల

హెూరెత్తించారు.మెహెంది ఆర్ట్ ను కూడా విద్యార్థులు చూడముచ్చటగా



నిర్వహిం చారు. జాగృతి కళాశాలలో ప్రతి సంవత్సరం లాగే,ఈ సంవత్సరం,కూడా సంక్రాంతి పండుగ సందర్భంగా రంగవల్లుల పోటీలు, మెహందీ ఆర్ట్,భోగి మంటలు మరియు గాలి పటాలను ఎగురవేసి వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలలో పాల్గొన్నారు.విద్యార్థిని విద్యార్థులు పోటీలో పాల్గొన్న విద్యార్థునులకు కళాశాల డైరెక్టర్ నాగేందర్ బహుమతులను ప్రదానం చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలను ప్రిన్సిపాల్ మల్లేశంవైస్ ప్రిన్సిపాల్ ఏ. మణిపాల్ రెడ్డి ప్రారంభించారు.డీజే పాటలకు విద్యార్థులు నృత్యాలు చేస్తూ ప్రదర్శించారు.విద్యార్థులు గాలి పటాలతో సందడి చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మల్లేశం, డైరెక్టర్ నాగేంద్రరావు,వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ సిహెచ్ నవీన్ అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణికులతో కిక్కిరిసిన కోదాడ బస్టాండ్

**కోదాడ టౌన్, జనవరి 10 (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగకు మరో రెండు రోజులే సమయం ఉండటంతో సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులతో శనివారం కోదాడ బస్టాండ్ కిక్కిరిసిపోయింది. హైదరాబాద్, విజయవాడ వంటి నగరాల నుండి వచ్చే ప్రయాణికులు ఇక్కడ బస్సులు మారుతుండటంతో పాటు,





స్థానికంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే వారు భారీగా తరలివచ్చారు. బస్టాండ్ ఆవరణ అంతా జనసందోహంతో నిండిపోయింది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, రద్దీ నియంత్రణ కష్టంగా మారింది. ప్లాట్‌ఫారమ్‌లన్నీ ప్రయాణికులతో నిండిపోవడంతో ఎక్కడ చూసినా పండుగ కోలాహలం కనిపిస్తోంది.

## పత్రికలు ప్రజా సమస్యల పరిష్కార వారధిగా ఉండాలి..!

### కొద్దికాలంలోనే ప్రజాధరణ పొందిన ప్రజాజ్యోతి

**మిర్యాలగూడ, జనవరి 10,( ప్రజాజ్యోతి ):** ప్రజా సమస్యల పరిష్కార వారధిగా పత్రికలు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మరెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. శనివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ' ప్రజాజ్యోతి' పత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్భయంగా నిజాలను నిగ్గు తేలుస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకు ఎప్పుడు ప్రజాదరణ ఉ ంటుందని అన్నారు. కొద్దికాలంలోనే 'ప్రజాజ్యోతి' పత్రిక నియోజకవర్గంలో మంచి గుర్తింపు సాధించిందని అన్నారు.ఇదేవిధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, అధికారులను, ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రజాజ్యోతి ఉమ్మడి నల్లగొండ జిల్లా



బ్యూరో ఇంచార్జ్ కంభంపాటి సతీష్ సీఈవో బిక్షరెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్ లను శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, పీర్లపాలెం మాజీ సర్పంచ్ చల్లా అంజిరెడ్డి, సర్పంచ్ నాగు నాయక్, లిఫ్ట్ చైర్మన్ మామిడి వెంకన్న, నాగరాజు ప్రజాజ్యోతి ఆర్.సి ఇంచార్జ్ రాంప్రసాద్, జానకిరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాలీబాల్ జట్టుకు కెప్టెన్ గా తేజు ఎంపిక

**హాలియా,జనవరి10(ప్రజా జ్యోతి)** ఈనెల 12 వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు హర్యానా (పానిపట్) లో జరగబోయే అండర్ 17 స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో



నిర్వహించబోయే 69 వ జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా హాలియా పట్టణానికి చెందిన చింతలచెరువు తేజు ఎంపికయ్యాడు. డిసెంబర్ నెలలో నల్లగొండలో నిర్వహించిన అండర్ 17 స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన నల్లగొండ జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ విమల, సీనియర్ పిడి ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బొమ్మ పాల గిరిబాబు,తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఫుట్ బాల్ అకాడమీ కోచ్ లింగా నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఫుట్ బాల్ అకాడమీ జనగామలో తేజు శిక్షణ పొందుతున్నాడు.

## మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవానికి 20వేల రూపాయల ఆర్థిక సహకారం

**ఆలేరు జనవరి 10( ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట (తుంబాయి) గ్రామస్తులు అందరం కలిసి



మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించడం కొరకు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోనీ నాంచారిపేట మధిరే (తుంబాయి )గ్రామంలో మల్లికార్జున స్వామి భ్రమరాంబిక అమ్మవార్ల నూతన గుడి నిర్మాణం, త్వరలో కళ్యాణోత్సవ కార్యక్రమం ఉండగా కళ్యాణ మహెూత్సవానికి ,గుడి నిర్మాణానికి తుంబాయి గ్రామస్తులకు శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి (20.116) రూపాయలు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ తరపున విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి డైరెక్టర్ శ్వేతా రెడ్డి తారారెడ్డి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రద్దు తప్ప కేంద్రం చేసేదేమీ లేదు

**ఆలేరు జనవరి 10( ప్రజా జ్యోతి):** దేశంలో గణనీయమైన మార్పులు తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చట్టాలు తీసుకువచ్చిందని కానీ ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం



అలాంటి ఒక్కచట్టమైన తీసుకువచ్చిందా అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిసా కిరణ్ గౌడ్ ప్రశ్నించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వారు మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం చర్చిల చట్టాలను రద్దు చేయడమే బిజెపి చేస్తున్న పని తప్ప మరొకటి లేదన్నారు. గత ఉపాధి హామీ చట్టంలో గ్రామంలో అవసరాన్ని బట్టి కూలి పని చేసుకునే అవకాశం ఉ ండేది కానీ కొత్త చట్టంలో కేంద్రం గుర్తించిన గ్రామాల్లో మాత్రమే పని చేసుకునే అవకాశం ఉందన్నారు. పాత చట్టంలో కాంట్రాక్టర్ల స్థానం లేదని ఇప్పుడు కాంట్రాక్టర్లతో కలిసి పని చేసుకునేలా చట్టంలో మార్పులు తీసుకువచ్చారని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ చట్టం అంటే కేంద్రమే నిధులు ఇవ్వాలని కానీ 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రాలు అంటూ కొత్త నిబంధన తెచ్చారని మండిపడ్డారు.

## సంక్రాంతి వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):** మండల, పట్టణ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా బయటి



ప్రాంతాలకు లేదా స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు ఇంట్లో బంగారం, వెండి, నగదు వంటి విలువైన వస్తువులను ఉంచకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని పోచంపల్లి ఎస్ఐ కె. భాస్కర్ రెడ్డి సూచిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటికి తాళం వేసి వెళ్లే వారు తమ చిరునామా వివరాలను పోలీసులకు తెలియజేస్తే భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పతంగులు ఎగురవేసే సమ యంలో నిషేధిత చైనా మాంజను వినియోగించరాదని, దాన్ని అమ్మినా లేదా ఉపయోగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బషీరాబాద్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు అభినందనీయం





**కమ్మర్‌పల్లి జనవరి 10,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో గ్రామస్తులందరూ కలిసి గ్రామ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భీమ్గల్ సీఐ శ్రీ పొన్నం సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. గ్రామస్తులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని అన్నారు. కమ్మర్‌పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి , సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులందరూ సమిష్టిగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో భద్రత మరింత పెరుగుతుందని, ఇది ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామస్తులను పోలీస్ అధికారులు అభినందించారు.

### కమ్మర్‌పల్లి బషీరాబాద్

# కాడి చెరువు పరిసరాల్లో చిరుత సంచారం

– ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కమ్మర్‌పల్లి జనవరి 10 ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలంలోని బషీరాబాద్, కోనసముందర్ కాడి చెరువు పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. గత వారం క్రితం గొర్రెను చనిపోయినట్లు తెలిసింది. ఈ విషయమై ఆటవి శాఖ అధికారి ని అడగగా సిబ్బంది ని పంపినట్లు, ఎక్కడ చిరుత ఆనవాళ్ళు, పాదాలముద్రలు లేవని అన్నారు. గొర్రెలు, మేకలు,పశువుల కాపరులు,అలాగే చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు తెలిపారు.రాత్రి వేళల్లో ఒంటరిగా బయటికెళ్లకుండా, పశువులను సురక్షతంగా కట్టివేయాలని సూచించారు.చిరుత కనిపించినట్లయితే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

### భారతీయ జనతా పార్టీ

# పిలుపుమేరకు శివాలయంలో ప్రత్యేక పూజలు



**ధర్పల్లి :జనవరి /10 ( ప్రజా జ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ పిలుపు మేరకు దర్పల్లి మండలంలో నీ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు చరిత్రలో అత్యంత పవిత్రమైన సోమనాథ్ పుణ్యక్షేత్రంపై 1026 జనవరిలో గజనీ మహమ్మద్ చేసిన క్రూరమైన దాడికి ఈ ఏడాదితో వెయ్యేళ్లు పూర్తవుతున్నాయి. అలాగే, ఆలయ పునరుద్ధరణ జరిగి 2026 నాటికి 75 ఏళ్లు నిండుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, నాటి దాడిని ఖండిస్తూ ఈరోజు ఉదయం ధర్పల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షులు జీర్రామహిపాల్ , దోర్నాల రాజశేఖర్, అమృనాయక్, సేవాలాల్, గంగమళ్ళు, నరేష్, భగత్, సుభాష్, కార్తీక్, వినోద్, మహిపాల్, సుమన్, నితిన్, కన్నా తదితరులు పాల్గొన్నారు

# మండల సర్పంచ్‌లకు సన్మానం



**ఆర్మూర్,జనవరి 10(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మాక్లూర్ నందిపేట్ డొంకేశ్వర్ మండలాల గ్రామ ల సర్పంచ్ లను ఆర్మూర్ లోని క్షత్రియ పంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన సర్పంచ్ ల సన్మాన కార్యక్రమ నికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి,ఉర్దూ ఆకాడమీ చైర్మెన్ తహెర్ బిన్ హందన్, పాల్గొని నూతనంగా గెలిచినా సర్పంచ్ లకు సన్మానం చేసారు.సర్పంచ్ లను ఉద్దేశించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలు అమలు కావడం తో ప్రజల కష్టాలు తీరాయి అని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని మార్చి వేసే పన్నాగాం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దీనికి మనం ప్రతి ఒక్కరం వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు.ఇ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సాయిబాబా గౌడ్,మార చంద్రమోహన్,ఏ బి చిన్న, గ్రామల సర్పంచ్ లు మహిళా సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన సబ్ స్టేషన్‌కు భూమి పూజ





**ఆర్మూర్,జనవరి 10(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, డొంకేశ్వర్ మండలం నికాల్పూర్ గ్రామంలో నూతన సబ్ స్టేషన్ భవన భూమి పూజ కార్యక్రమం లో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి కి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి గ్రామ సమస్యలు చెప్పడం జరిగింది కొమట్పల్లి నుండి నికాల్పూర్ రోడ్డు లో బ్రిడ్జి మంజూరు చేయాలని కోరగా మంజూరు అయింది అని ఎమ్మెల్యే తెలిపారు అలాగే డబుల్ రోడ్డు కూడా అతి త్వరలో మంజూరు చేయిస్తాను అని 2కోట్ల 53లక్షల రూపాయల సబ్ స్టేషన్ మంజూరు లో గ్రామ అభివృద్ధి పలుమార్లు తనను కలిసి విన్నవించారు అని మంజూరు చేసిన మంత్రి భట్టివిక్రమార్క కు అధికారులకు గ్రామ ప్రజల తరుపున కృతజ్ఞతలు అని అన్నారు అలాగే ప్రభుత్వం ద్వారా నిధులు పొందడం హక్కు అని నిధులు ఇవ్వని పక్షంలో పోరాటం తప్పదు అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు కంచెట్టి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభం

**రాజంపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలంలోని పెద్దాయిపల్లి గ్రామంలో సర్పంచ్ కమిహెట్టి నరేష్, ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులలో భాగంగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మురుగు కాలువలో ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త చేదారమును తొలగించి మురుగునీరు బయటికి వెళ్లేలా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. అలాగే గ్రామంలోని ప్రతి వార్డుల్లో ఉన్న ప్రతి సమస్యను తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సోనీ,జి పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**నిజామాబాద్ రూరల్: జనవరి, 10 (ప్రజా జ్యోతి)** మకర సంక్రాంతి పండగ రాగానే పల్లెలు, పట్టణాలు ఉత్సాహంతో కళకళలాడుతున్నాయి. ప్రతి ఇంటి టాప్‌పై పిండి వంటల ఘుమ ఘుమలు వెదజల్లుతూ పండగ సందడితో నిండిపోతున్నాయి. ఇంటి పెద్దలు పాత పద్ధతుల్లో వంటలు చేస్తుంటే, యువత, పిల్లలు కూడా ఆసక్తిగా సహకరిస్తూ పండగ ఆనందాన్ని పంచుకుంటున్నారు. పిండి వంటల తయారీ కుటుంబ పోయించుకునేందుకు మహిళలు ఉదయం నుంచే బారులు తీరుతున్నారు. వ్యాపారులకు ఇది మంచి సీజన్‌గా మారగా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతం లభిస్తోంది. రైతుల పండగగా పేరొందిన మకర

# మకర సంక్రాంతి స్పెషల్ స్టోరీ: ప్రజాజ్యోతి

వాతావరణాన్ని మరింత రమణీయంగా మార్చుతున్నాయి. సంక్రాంతి అంటేనే సాంప్రదాయ పిండి వంటలు గుర్తొస్తాయి. ఆ సంప్రదాయానికి అనుగుణంగా సకినాలు, అరిసెలు, మురుకులు, కారపూసలు, అప్పాలు, గర్యలు, చేగోడీలు, నువ్వుల లడ్డులు వంటి రుచికరమైన వంటకాల తయారీ జోరుగా సాగుతోంది. వీటి పరిమళాలతో వీధులన్నీ పండగ సభ్యుల మధ్య అనుబంధాన్ని మరింత బలపరుస్తోంది. ఒక ఇంటి నుంచి మరో ఇంటికి పిండి వంటలు పంచుకోవడం ద్వారా స్నేహం, ఐక్యత చాటే సంప్రదాయం కొనసాగుతోంది. పండగ నేపథ్యంలో పిండి వంటలకు కావలసిన బెల్లం, నూనె, పప్పు దినుసులు, బియ్యం వంటి సరుకుల కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. పిండి దగ్గర పిండి సంక్రాంతి, పంటల పండుగగా ప్రకృతికి కృతజ్ఞతలు తెలిపే సందర్భం. పల్లె సంస్కృతి, సంప్రదాయాలు కొత్త తరానికి చేరువవుతూ పండగకు ప్రత్యేక వైభవం తీసుకొస్తున్నాయి. గాలిపటాల ఎగరేత, బంధుమిత్రుల కలయిక, పిండి వంటల రుచులతో మకర సంక్రాంతి పండగ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని నింపుతూ ఘనంగా జరుపుకుంటున్నారు.

# శివాయిపల్లిలో విద్యుత్ శాఖ ప్రజాబాట కార్యక్రమం



**రాజంపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామంలో శనివారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కి సంధ్య బాలరాజ్, ఉపసర్పంచ్ సాయి రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. విద్యుత్ శాఖ తరఫున ఏఈ నాందేవ్, లైన్ ఇన్స్పెక్టర్ ఎండి. మహమ్మద్, జూనియర్ లైన్మెన్లు సుధాకర్‌తో పాటు ఇతర విద్యుత్ సిబ్బంది గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నాందేవ్ మాట్లాడుతూ, గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెగిపోయిన విద్యుత్ తీగలను తాకకూడదని, ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్ద నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రాణాపాయం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించిన అధికారులు, గ్రామ పాలకవర్గ సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే లక్ష్యంగా ఈ ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తా

– పారిశుద్ధ్య సమస్యల నివారణకు జేసీబీతో పనులు ప్రారంభం





**రాజంపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలో నెలకొన్న గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరంగా కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గత పాలకుల నిర్లక్ష్యంతో ఏర్పడిన పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు జేసీబీ సహాయంతో సిమెంట్ పైపులు వేసి పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లేందుకు మురుగు కాల్వల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ వివరించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు సభ్యులు బల్ల కిషోర్, 8వ వార్డు సభ్యులు దాగ్గారి నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది కారోబర్ గంగాధర్, కాసం శ్రీనివాస్‌తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని మాట ఇచ్చానని, ఆ మాటను నిలబెట్టుకునేందుకే ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. గ్రామ పంచాయతీకి నిధులు ఎప్పుడు అందుతాయో తెలియని పరిస్థితి ఉన్నప్పటికీ, అంతవరకు ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తన సొంత నిధులను వెచ్చించి గ్రామాభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. గ్రామ పరిశుభ్రతను కాపాడేందుకు మురుగు కాల్వల శుభ్రపరిచే పనులు, చెత్తాచెదారం తొలగింపు వంటి కార్యక్రమాలు ప్రారంభించామని, ఇవి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కీలకమని తెలిపారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ విట్టల్ రెడ్డి



**బాన్సువాడ ఆర్‌సి, జనవరి 10 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ డీఎస్పీ కార్యాలయంలో శనివారం ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను డీఎస్పీ విట్టల్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజా జ్యోతి ప్రింట్ మీడియా విస్తృతంగా ప్రజలకు చేరువవుతూ, వాస్తవాలకు దగ్గరైన వార్తలను ప్రచురిస్తున్నదని ఆయన అభినందించారు. జర్నలిజం అనేది ఏ ఒక్క వర్గానికి పరిమితం కాకుండా, ఎలాంటి భయానికి లోనుకాకుండా నిర్భయంగా నిజాలను ప్రజల ముందుకు తీసుకెళ్లినప్పుడే ప్రజల విశ్వాసాన్ని పొందగలదని డీఎస్పీ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు.ఎప్పటికప్పుడు సమాజానికి అవసరమైన సమాచారాన్ని వార్తల రూపంలో అందించడం నిజంగా ప్రశంసనీయం అని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన పాత్రను ప్రజా జ్యోతి నిర్వహిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి ప్రతినిధులు బాన్సువాడ ఆర్ సి రవి కుమార్, జుక్కల్ ఆర్ సి బసవరాజు పాల్గొన్నారు.

# పేదల సంక్షమానికి అధిక ప్రాధాన్యం

– ఎమ్మెల్యే పోచారం

**బాన్సువాడ ఆర్ సి జనవరి 10 (ప్రజా జ్యోతి)** పేదల సంక్షమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పటంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో శనివారం నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజవర్గంలో 341 మంది లబ్ధిదారులకు రూ. 1.10 కోట్ల చెక్కులు పంపిణీ చేసిన తెలిపారు. బాన్సువాడ మండలానికి 73, బీర్కూరు మండలానికి 41, నసుల్లాబాద్ మండలానికి 31, కోటగిరి 23, పోతంగల్ 35, రుద్రూర్ 36, వర్ని 43, చందురు 19, మోస్రా మండలానికి 34 ఇతర 6 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, బీర్కూరు, వర్ని, కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్యామల, సురేష్ బాబా, హనుమంతు, నాయకులు ఎజాజ్, నార్ల సురేష్, మోహన్ నాయక్, జంగం గంగాధర్, మధుసూదన్ రెడ్డి, మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లోకి గ్రామ పాలక వర్గం

**ఆర్మూర్,జనవరి10(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, మండలం గోవింద్ పేట్ గ్రామ సర్పంచ్ గణేష్, ఉప సర్పంచ్ సుశీన్, వార్డు మెంబర్లు కలసి ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ కుమార్, రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.గ్రామ అభివృద్ధి కోసం పార్టీ లో చేరినట్లు సర్పంచ్ తెలిపారు. వారి వెంట గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

### అన్నారం గ్రామ

# అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సత్కరించిన ఎమ్మెల్యే



**రాజంపేట జనవరి 10 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండలం అన్నారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ముత్యాల రవీందర్, ఉపసర్పంచ్ ధర్పల్లి సతీష్ రెడ్డి, శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్‌లు తమ విధులపై పూర్తి అవగాహనతో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు అందరూ ఒక జట్టుగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో రోడ్లు స్పష్టంగా కనిపించేలా అభివృద్ధి చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వీధిలో వీధిదీపాలు వెలిగేలా చూసుకోవాలని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. గ్రామ పంచాయితీలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేయాలని, అలాగే నెలకు రెండు సార్లు గ్రామ పంచాయితీ పాలకవర్గం మొత్తం ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం ద్వారా విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాభివృద్ధికి సంబంధించి సర్పంచ్‌కు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కాలభైరవ స్వామి

# నూతన చైర్మన్‌కు సన్మానం

– పద్మశాలి సంఘం రామారెడ్డి





**రామారెడ్డి జనవరి 10 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు వారి పాలకవర్గం, సంఘ సభ్యుల సమక్షంలో శనివారంకాలభైరవస్వామి టెంపుల్ కు నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారం కు విచ్చేసిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మధన్ మోహన్ రావు కి, పద్మశాలి ముద్దు బిడ్డా కాలభైరవ స్వామి టెంపుల్ నూతన్ చైర్మెన్ చింతల శంకర్ కి రామారెడ్డి పద్మశాలి సంఘం తరుపున అధ్యక్షుడు దోమల శ్రీధర్, కార్యదర్శి సుప్పని రవి, లు ఘనంగా శాలువా పూలమాలతో ఘనంగా కుల సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంకి పద్మశాలి కుల సభ్యులు క్యాషియర్ భూపతి శ్రీనివాస్ ,పాండి పెద్దలు కుర్రి శంకర్ , బత్తిని గంగారాం,మదాసు రాజలింగం , గుండా హరినాథ్,మాదాసు శ్రీను,సిరిపురం రాజు,బత్తిని శ్రీకాంత్. కుర్రి లక్ష్మ పతి,దోమల ప్రకాష్, చౌకీ రాజేందర్, సామల కుమార్,పద్మ సాయిలు , పద్మ చంద్రసేన్. దొడ్లే నరేష్, సంతోష్, ఎలగొండ దినేష్ లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## కబ్జాకు గురవుతున్న చెత్త కుండీ, అధికారులు వారించిన లెక్కచేయని కబ్జాదారు



**జహీరాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి న్యూస్)** అధికారులు అడ్డుచెప్పిన లెక్కచేయ కుండా చెత్త కుండీని కబ్జా చేస్తున్నా వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని చెత్త కుండీని కబ్జాకు గురికాకుండా చూడాలని స్థానిక ప్రజానీకం అంటున్నారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల కేంద్రంలో గల ఆటో స్టాండ్ నుండి గ్రామంలోనికి వెళ్లే రోడ్డు ప్రక్కన ఉన్న చెత్త కుండీని గ్రామానికి చెందిన సూరజ్ సింగ్ అనే వ్యక్తి కబ్జా చేసి అ స్థలాన్ని సొంతం చేసుకో వాలని ప్రయత్ననికి గ్రామ పంచాయతీ అధికారులు సర్పంచ్, స్థానికులు అడ్డుచెప్పి నప్పటికి దౌర్జన్యంగా వ్యవహరిస్తున్న వ్యక్తి పై చట్ట రీత్యా చర్యలు తీసుకోని చెత్త కుండీని కబ్జాదారు నుండి కాపాడాలని అంటున్నారు.

## విజేత హై స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు



**నారాయణఖేడ్: జనవరి 10 (ప్రజా జ్యోతి)** విజేత హై స్కూల్ లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సంక్రాంతి పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. శనివారం రోజు పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా విద్యార్థులు అందంగా ముగ్గులు వేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. అలాగే ఆటల పోటీలు, పట పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే ముఖ్యమైన పండుగ అని అన్నారు. ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని సంక్రాంతి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

## అనారోగ్యంతో యువతి బలవన్మరణం

- చిన్నచింతకుంట గ్రామంలో విషాదం





**నర్సాపూర్, జనవరి 10 (ప్రజాజ్యోతి )**వరుస అనారోగ్య సమస్యలతో మనస్తాపం చెందిన ఓ యువతి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన దీపిక (17) చిన్నప్పటి నుంచి మూర్ఛ రోగంతో బాధపడుతోంది. దీనికి తోడు గతంలో వచ్చిన పక్షవాతం కారణంగా ఆమె ఎడమ చేయి, కాలు పనిచేయకుండా పోయాయి. గత రెండేళ్లుగా గొంతు సమస్య కూడా తోడవడంతో ఆహారం తీసుకోవడానికి, మందులు వేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ తీవ్ర మానసిక వేదనకు గురయ్యేది. ఈ క్రమంలో శనివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అనారోగ్య బాధలు భరించలేక తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి రాములు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. యువతి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## యువత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**తొగుట, జనవరి 10(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని, నేటి యువత సైతం క్రీడల పట్ల ఆసక్తి చూపించాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. తొగుట మండలం లింగాపూర్ గ్రామ సర్పంచ్ గాంధారి లతా నరేందర్ రెడ్డి నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని పేర్కొన్నారు. క్రీడలలో రాణించిన వారికి ఎన్నో మంచి అవకాశాలు వస్తున్నాయని, యువ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించి స్నేహకపూర్వకంగా మెలగాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ గాంధారి లత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో 50 పైగా జట్లు పాల్గొంటున్నాయని, టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా 20 వేల రూపాయలు, రెండో బహుమతిగా10 వేల రూపాయల నగదు బహుమతి అందిస్తామన్నారు. ప్రతి మ్యాచ్ లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీలో రైతులు పేరు నమోదు చేసుకోవాలి


- జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి



**కొండపాక, జనవరి 10 (ప్రజా జ్యోతి):-** ఫార్మర్ రిజిస్ట్రీలో ఇప్పటివరకు నమోదు కాని రైతులు వెంటనే నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి రైతులకు సూచించారు. ఈ రోజు ముద్దాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ తప్పనిసరి అని తెలిపారు. ఇప్పటికే నమోదు కాని రైతులకు వారి మొబైల్ నంబర్లకు మెసేజ్‌లు పంపించామని పేర్కొన్నారు. ఇంకా నమోదు కాని రైతులు తమ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించి వెంటనే నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గోవింద రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీహరి తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పీఠానికి త్రిముఖ పార్టీల పోరు..!

- (నర్సాపూర్‌లో మొదలైన రాజకీయ సెగ) - పురపాలికపై జెండా ఎగురవేసేందుకు పార్టీల వ్యూహాలు
- త్రిముఖ పోటీకి సిద్ధమవుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ



**నర్సాపూర్, జనవరి 10 (ప్రజాజ్యోతి)** పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మున్సిపాలిటీ ఎన్నికల నగారా మోగే సమయం దగ్గర పడుతుండటంతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గెలుపు వేటలో పడ్డాయి. పట్టణ కేంద్రంలోని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా ఆయా పార్టీల నాయకులు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఎవరికి వారు తమదైన శైలిలో వ్యూహాలకు పదును పెడుతుండటంతో వార్డుల్లో సందడి మొదలైంది.

**వ్యూహప్రతివ్యూహాల్లో పార్టీలు**

**కాంగ్రెస్ ధీమా:--** అధికారంలో ఉన్న ఊపుతో మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పాత వైభవాన్ని చాటుకోవాలని నాయకులు కసరత్తు చేస్తున్నారు.

**బీఆర్ఎస్ పట్టు:--** గత పదేళ్లలో పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులే తమను గెలిపిస్తాయని బీఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సిట్టింగ్ స్థానాలను కాపాడుకోవడంతో పాటు, మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేయాలని వ్యూహాలు రచిస్తున్నారు.

**బీజేపీ కమలవికాసం:-** మెదక్ ఎంపీ రఘునందన్ రావు దిశానిర్దేశంతో బీజేపీ ఈసారి నర్సాపూర్‌లో సత్తా చాటాలని చూస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు స్థానిక సమస్యలపై పోరాటమే ఆయుధంగా కాషాయ జెండా ఎగురవేయాలని అడుగులు వేస్తోంది.

**ఆశావహుల పరుగు.**

వార్డుల రిజర్వేషన్లపై స్పష్టత రాకముందే ఆశావహులు తమ తమ వార్డుల్లో పర్యటనలు మొదలు పెట్టినట్టు సమాచారం. శుభకార్యాలు, పండుగలను వేదికగా చేసుకుని ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. సోషల్ మీడియా వేదికగా తమ ఉనికిని చాటుకుంటూ పార్టీ అధిష్టానం దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తున్నారు.

**ప్రజల తీర్పు ఎటు..?**

పట్టణంలోని డ్రైనేజీ సమస్యలు, తాగునీరు, రోడ్ల విస్తరణ వంటి అంశాలు ఈ ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించనున్నాయి. గత పాలకులు చేసింది ఏమిటి.? ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్నది ఏమిటి.? అనే కోణంలో ఓటర్లు బేరీజు వేసుకుంటున్నారు. త్రిముఖ పోటీ ఖాయంగా కనిపిస్తున్న తరుణంలో నర్సాపూర్ పురపీఠం ఎవరికి దక్కుతుందో వేచి చూడాలి.

## 4 లేబర్ కోడ్స్, విబి జీ రామ్ జీ చట్టం, జాతీయ విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై పోరాటం

- కేంద్ర ప్రభుత్వ విధానాలపై జనవరి 8 నుండి 11 వరకు జిల్లా వ్యాప్తంగా పోరు యాత్ర
- మెదక్‌లో ఈనెల 8న ప్రారంభమైన

కార్మిక కర్షక పోరుయాత్ర శివ్వంపేట మండల నుండి మనోహర్బద్ చేరుకోవడం జరిగింది.

- జనవరి 19 న జిల్లా కేంద్రాల్లో సభలు
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేష్





**మనోహరాబాద్, జనవరి 10 ( ప్రజా జ్యోతి )** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, విబి జీ రామ్ జీ చట్టం, జాతీయ విత్తన సవరణ బిల్లు, విద్యుత్ సవరణ బిల్లుల రద్దుకై దేశ వ్యాప్త పోరాటం చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేష్ తెలిపారు. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై జనవరి 8 నుండి 11 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్మిక, కర్షక పోరుయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా మనోహర్బద్ బస్ స్టాప్ సమీపంలో ఆయన మాట్లాడుతూ పెట్టుబడి దారుల కోసమే కేంద్ర ప్రభుత్వం సంస్కరణలను వేగంగా అమలు చేస్తుందన్నారు.2019లో తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తుందని తెలిపారు.శ్రమ శక్తి నీతి 2025 పేరుతో కార్మికుల ప్రయోజనాలను పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతుందని విమర్శించారు.2025 పార్లమెంట్ సమావేశాల్లో విద్యుత్ ఉత్పత్తి రంగంలో ప్రయివేట్ సంస్థలకు అవకాశాలు కల్పిస్తు చట్టం చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు.బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం నిర్ణయం చేసిందని అన్నారు.న్యూక్లియర్ లాయబులిటి బిల్లు ద్వారా తీసుకువచ్చి ప్రజలపై భారలు వేస్తుందని అన్నారు గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు జీవనోపాది కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు మొదలు పెట్టిందని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వీబీ జి రామ్ జి బిల్లు ఉపాధి కూలీల హక్కులను హరిస్తుంది. ఉపాధికి గ్యారంటీ లేకుండా చేస్తుందని ఆరోపించారు. పథకంలో ఉన్న మహాత్మా గాంధీ పేరును మార్చి జి రామ్ జి పేరుతో బిల్లు తేవడం ఎవ్వరి ప్రయోజనాలకోసమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారం మోపి పథకం అమలును రాష్ట్ర ప్రభుత్వాలపై నెట్టివేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల దయదక్షణ్యలపై ఆధారపడి ఉపాధి కూలీలు పని కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.గత 12 ఏండ్లుగా ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధిస్తుందని అన్నారు.కొత్త పథకం గ్రామీణ ప్రాంతంలో డిమాండ్ అదారిత హక్కుగా కాకుండా ప్రభుత్వం బడ్జెట్,నోటిఫికేషన్స్, టెక్నాలజీ లాంటి ఆంక్షలపై ఆధారపడుతుందని అన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ఉపాధి హామీ చట్టభద్ధమైన హక్కుగా ఉందని, కొత్త చట్టం వలన పరిపాలన నిర్వహణ అదారిత విధానంగా మారుతుందని తెలిపారు.దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి కూలీలకు సగటున కల్పిస్తున్న పని దినాలు 51.6 రోజుల కంటే ఎక్కువ లేవనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. 100 రోజులు పని దినాలు పూర్తి చేసిన కుటుంబాలు 11 శాతనికి మించి లేవన్నారు.కొత్త చట్టం ప్రకారం ఉపాధి హామీ పథకం దేశవ్యాప్తంగా అమలు కాదని కేంద్ర ప్రభుత్వం నోటిఫైడ్ చేసిన ప్రాంతాలకే పరిమితం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వలన గ్రామీణ ప్రాంతంలోని వికలాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, ఆదివాసులు, పెదప్రజలు నష్టపోతారని అన్నారు.కేంద్రం తెచ్చిన నూతన చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.నరేగా లో ఉన్నఉపాధి హామీ హక్కు అదారిత స్వభావన్నీ యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ సంస్థల్లో మతోన్మాద భావజాలన్నీ జొప్పిస్తుందని అన్నారు. రాజ్యాంగ బద్ద సంస్థలను తమ జేబు సంస్థలుగా మార్చుకుంటుందని అన్నారు.మతం ఆదారిత పరిపాలన చేయడం రాజ్యాంగ స్ఫూర్తి కి విరుద్దామని తెలిపారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలపై దాడి చేస్తుందని అన్నారు. లౌకిక దేశాన్ని హిందుత్వ అదారిత దేశంగా మార్చి పరిపాలన చేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పెట్టుబడి దారులకుకరు చౌకగా అమ్మివేస్తుందని అన్నారు. ప్రజల సంపదను ఆధాని, అంబాని లకు కట్టాబేడుతుందని అన్నారు. దేశ ప్రజల ప్రయోజనాల కంటే పెట్టుబడి దారుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వసంస్థల్లోఅమలుఅవుతున్న రిజర్వేషన్స్ రద్దుచేయడానికికుట్రలుచేస్తుందనిఅన్నారు.కేంద్రశీ ప్రభుత్వసంస్థల్లో అమలు అవుతున్న సౌకర్యాలు తొలగించాడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మహేందర్ రెడ్డి మాట్లాడుతు మెదక్ జిల్లా వ్యాప్తంగా 21 మండలాలలో జాతను ప్రచారం చేసుకుంటూ తిరుగుతుందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించండి అని అన్నారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా జనవరి 8 నుండి 11 వరకు జీపు జాతాలు అన్ని మండలాలకు ప్రచారం చేసుకుంటూ వెళుతుందని అన్నారు. గత 11 సం రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజాసంక్షమం వల్లిస్తూనే 11సం రాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ.16 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీ వంటి బడాపెట్టుబడి దారులకు కట్టబెడుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై జనవరి 19 న జిల్లా కేంద్రంలో సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

వీటికి వ్యతిరేకంగా సిఐటియు, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా జరిగే ఆందోళనల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు భాగస్వాములు కావాలని కోరుతున్నామనీ అన్నారు. సీఐటీయూ గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా కార్యదర్శి ఆసిఫ్ మాట్లాడుతూ... వామపక్షల పోరాటం ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం రూపొందింది దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలి ప్రస్తుతం రోజుకి 307 రూపాయలు ఇవ్వాలి కానీ దేశంలో మొత్తం వ్యాయంలో 90% కేంద్రం 10 శాతం రాష్ట్రాలు భరించాలి ఈ చట్టం ద్వారా కరువుల్లో కరోనా సందర్భంగా గ్రామీణ ప్రజలకు ఉపాధి దొరికింది. కానీ ఈ పథకాన్నికి ఏటా 2.5 లక్షల కోట్లు కేటాయించాలని ఆందోళన జరుగుతుండగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి ఎత్తివేయడానికి ప్రయత్నాలు చేస్తుందని అన్నారు.నరేగా రక్షణ కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్,శ్రీకాంత్, స్వామి,శోభ,చీూ=ణ సంఘం నాయకురాలు కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరించిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్



**తూప్రాన్ ప్రజా జ్యోతి జనవరి 10** తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో తూప్రాన్ మరియు వెల్దుర్తి ఉమ్మడి మండలాల ప్రజాజ్యోతి రిపోర్టర్ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నరేందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుత పాత్రను ప్రజా జ్యోతి నిర్వహిస్తోందని ప్రశంసించారు. ప్రజా జ్యోతి సేవలు, విలువలను కొనియాడు తూ డీఎస్పీ అభినందనలు తెలిపారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, సమాజానికి సత్యమైన సమాచారం అందించడంలో ప్రజా జ్యోతి చేస్తున్న పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి సత్యమైన, నిష్పక్షపాత సమాచారం అందించడంలో మీడియా పాత్ర కీలకమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డివైఎఫ్ఐ క్రీడోత్సవాలను జయప్రదం చేయండి

- డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం



**జహీరాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి న్యూస్ )**భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలు జరపడం జరుగుతుందని యువత జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ.వెంకటేశం పిలుపు నిచ్చారు. నిన్న రాత్రి జరిగిన డివై ఎఫ్ ఐ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యువకుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న డివై ఎఫ్ ఐ యువతీ యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి సంక్రాంతి క్రీడోత్సవాలను జరుపుతున్నామని, వీటిని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. పట్టణంలో బస్తీలలో ఈ క్రీడోత్సవాలు జరుగుతాయని యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉపయో గించుకోవాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజనుల సమస్యలపై, రాజీవ్ యువిఏ వికాసం లబ్ది దారుల కోసం డివై ఎఫ్ ఐ అధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. సమావేశంలో డివై ఎఫ్ ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దుర్గా ప్రసాద్, శ్రీకాంత్, నాయకులు జె.నరేష్, వినోద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు మున్సిపల్ స్థాయిలోనైనా న్యాయం చేయాలి

- వికారాబాద్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీల చైర్మన్ పదవులు బీసీలకే కేటాయించాలి
- ముకుంద నాగేశ్వర్ టిజేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్

**పరిగి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం ఎప్పుడు జరుగుతుందన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదని టీజేఏసీ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు కేవలం 18 శాతం రిజర్వేషన్‌తోనే సర్పంచ్ ఎన్నికలు ముగిశాయని, కనీసం మున్సిపల్ ఎన్నికల్లో అయినా 42 శాతం మేర న్యాయం చేయాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలపై ఉందని శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీల చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉన్న పార్టీ ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. ఆ డిక్లరేషన్ కాశీలో కలిసిపోయినట్లే ఉందని వ్యాఖ్యానించారు. చట్టాలు చేయాల్సిన ప్రభుత్వాలు పాత కోర్టు కేసులు, ఇతర కారణాలు చూపిస్తూ బీసీలకు న్యాయం చేయకుండా కాలయాపన చేస్తున్నాయని ఆరోపించారు. ఈ విధంగా ఇంకెన్నేళ్లు బీసీలకు అన్యాయం చేస్తారని ప్రశ్నించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు కనీసం ఓసీ (రెడ్డి, వెలమ, కమ్మ, బ్రాహ్మణ) ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలలోనైనా బీసీలకు మున్సిపల్ చైర్మన్ పదవులు కేటాయించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. వికారాబాద్ జిల్లాలో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ఒకటి ఎస్సీ రిజర్వుడు కాగా మిగిలిన మూడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, చేవెళ్ల ఎంపీ, జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అందరూ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారేనని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఆ నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీల చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించి బీసీ నాయకత్వాన్ని పెంపొందించాలని సూచించారు. బీసీలు కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా, పార్టీ జెండాలు మోసే కార్యకర్తలుగా మాత్రమే మిగిలిపోకూడదని, ఓటు చైతన్యం ద్వారా బీసీ అలాగే రిజర్వేషన్ లేని స్థానాల్లో పోటీ చేసి గెలవాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజ అవసరాలు తీర్చే ఉత్పత్తి కులాలైన బీసీలు సమాజాన్ని పరిపాలించలేరా? అని ముకుంద నాగేశ్వర్ ప్రశ్నించారు.

# స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



- ఆరు గుంటల భూమిని ఆశ్రమానికి విరాళంగా ఇస్తా
- ఆంజనేయ స్వామి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం
- వృద్ధాశ్రమం నిర్మించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా
- వ్యాపారస్తుడు యం రాఘవరెడ్డి





**తాండూరు జనవరి 10 ప్రజా జ్యోతి :** స్వామివారి ఆశీస్సులు అందరి పైన మెండుగా ఉండాలని తాండూరు పట్టణానికి చెందిన వ్యాపారస్తుడు (ట్రావెల్స్) నిర్వాహకుడు యం రాఘవరెడ్డి గుర్తు చేశారు. శనివారం రోజు తన ఇష్ట దైవమైన శ్రీ ఆంజనేయస్వామిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ప్రధాన అర్చకుడు శుక్రవారం వెంకటాచారి చే స్వామివారికి పుష్పాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు మండలం అంతారం గ్రామములోని శ్రీ హనుమాన్ దేవాలయం సమీపంలో గల 6 గుంటల భూమిని తన తల్లి (అమ్మ) జ్ఞాపకార్థం గ్రామ సర్పంచ్ జంగని లక్ష్మి, ఉప సర్పంచ్ వడ్డే రవి, గ్రామస్తుల సహకారంతో వృద్ధాశ్రమము నిర్మించడం కోసం విరాళంగా ఇస్తున్న అని చెప్పారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలతో ఉన్న అనుబంధమే తాను సేవా కార్యక్రమాన్ని నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇక్కడ నిర్మించనే ప్రతి కార్యానికి కూడా అందరి సహకారం ఉండాలని కోరారు. తదుపరి భక్తులకు అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, వార్డు సభ్యుడు రాజేందర్ రెడ్డి, గ్రామస్తులు పల్లా సంపత్ కుమార్, పుల్ల ప్రభాకర్ రెడ్డి, సుందరి వెంకట్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, జంగని వెంకటయ్య, కోస్గి ఆశప్ప, జంగని మొగులయ్య, రిజ్వాన్, నర్సిములు బాబర్, తదితరులు ఉన్నారు.

# నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో మోండా డివిజన్ కాలనీల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన







**బోయిన్ పల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం మోండా డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా టౌన్ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బలరామ్ బ్లాక్స్ ప్రాంతాల్లో జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులతో కలిసి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించారు.కాలనీల్లో బస్తీ దవాఖానా, లైబ్రరీ అవసరం ఉన్న దృష్ట్యా, అక్కడ ఉన్న జిహెచ్ఎంసి స్థలంలో ఎమ్మెల్యే ఫండ్స్ నుంచి నిధులు కేటాయించి అధికారులతో సమన్వయం చేసుకుని నిర్మాణ పనులు చేపడతామని ఎమ్మెల్యే శ్రీగణేష్ హామీ ఇచ్చారు. అదే విధంగా కాలనీల్లో అవసరమైన అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తన వెంట ఉన్న అధికారులను ఆదేశించారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి అలసత్వం సహించబోమని స్పష్టం చేశారు.ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం చేయడం తన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంకి రవీందర్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్, వేణుగోపాల చారి పాల్గొనగా, కాలనీ పెద్దలు రషీద్, రాజు, సాయిబాబా, అశోక్ తదితరులు హాజరయ్యారు.

# శంషాబాద్ జోన్ పాతబస్తీలో కలపడం దుర్మార్గమైన చర్య... - అర్కల కామేష్ రెడ్డి.



**బాలాపూర్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ మహానగరం పేరుతో చుట్టుపక్కల మున్సిపాలిటీలను, కార్పొరేషన్ లను గ్రేటర్ హైదరాబాద్ లో విలీనం చేస్తు బడంగ్పేట్ సర్కిల్, శంషాబాద్ జోన్‌లో కలిపి హైదరాబాద్ మహానగరంలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అనీ మీర్పేట్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడంగ్పేట్ సర్కిల్ శంషాబాద్ జోన్ ప్రస్తుత గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్‌లో కలుపుతూ మా ప్రాంత అభివృద్ధికి అడ్డుకట్ట వేసే కుట్ర జరుగుతుందని ఆయన మండిపడ్డారు. తమ ప్రాంతాన్ని గ్రేటర్ హైదరాబాద్ విలీనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శంషాబాద్ జోన్ సైబరాబాద్ కార్పొరేషన్‌లో కలిపితే తప్ప అభివృద్ధి జరగదని. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ప్రాంతాలను సైబరాబాద్ కార్పొరేషన్‌లో కలిపే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పార్టీల ఆతీతంగా పెద్ద ఎత్తున రాస్తారోకోలు,ధర్నాలు నిర్వహిస్తామనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శంషాబాద్ జోన్ ప్రజలు, మహిళలు, యువత, నాయకులు పార్టీలకతీతంగా అఖిలపక్షం ఏర్పాటు చేసుకొని మన యొక్క బడంగ్పేట్ సర్కిల్ శంషాబాద్ జోన్ సైబరాబాద్ కార్పొరేషన్ లో కలిపే విధంగా యుద్ధానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పల్లవి కిడ్జ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు





**చేవెళ్ల జనవరి 10(ప్రజా జ్యోతి) :** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని పల్లవి కిడ్జ్ పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అత్యంత ఆనందోత్సాహాల మధ్య వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో చిన్నపిల్లలు రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిన్నారులు వివిధ జానపద గీతాలకు నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ వేషధారణలతో వేదికపైకి వచ్చి భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని చక్కగా ప్రతిబింబించారు.పిల్లల చిరునవ్వులు, ఉత్సాహభరిత నృత్యాలు, సంప్రదాయ అలంకరణలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. పిల్లలకు మన పండుగల ప్రాధాన్యతను, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది సైతం చిన్నారులతో ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు.

# తూమార్ చెరువును అన్యాక్రాంతం కాకుండా పరిరక్షస్తాం

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జనవరి 10(ప్రజా జ్యోతి) :** జిహెచ్ఎంసి కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి లోని తూమార్ చెరువు ను బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. అలుగు పూడ్చివేత, చెరువు అన్యాక్రాంతంపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తూమార్ చెరువును ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ.... కొందరు వ్యక్తులు చెరువు తూమును పూడ్చి ప్రజలను ఇబ్బందికి గురి చేయడంతోపాటు చెరువులో మట్టిని పోసి చెరువు కబ్జాకు యత్నిస్తున్నారని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారు ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. చెరువు అన్ని ప్రాంతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టి పరిరక్షంచేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే స్థానికంగా ఉన్న దోభీఘాట్ లో గదులు నిర్మించాలని కోరగా ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, నాయకులు సత్యనారాయణ, దుర్గా అశోక్, చింతల దేవేందర్ యాదవ్, డప్పు కిరణ్, పోశెట్టి అశోక్, గరిశే సతీష్, చింతల నరసింహా, రఘు తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ్ ఆలయంపై దాడి చేసి 1000 సంవత్సరాలు పూర్తి

- బిజెపి నాయకులు వివిధ ఆలయములో అభిషేకం, హెూమం నిర్వహించారు



**శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి):** సోమనాథ్ ఆలయం పై1025 లో గజిని మహమ్మద్ దాడి చేసి ఈరోజు నాటికి 1000 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అలాగే1951 లో పునర్నిర్మాణ జరిగి 75 పూర్తయిన సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్లోని ఐదు దేవాలయాలలో అభిషేకం హెూమం నిర్వహించడం జరిగింది అదేవిధంగా అన్నప్రసాదం చేయడం కూడా జరిగింది మియాపూర్ విలేజి శివాలయంలో జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ మక్త మహబూబ్ పేట విలేజ్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లక్ష్మ నగర్ ఓంకార్ నగర్ లో పారానంది నాగులు ఆధ్వర్యంలో న్యూ కాలనీ మియాపూర్ శివాలయంలో పత్తి బసవ శివ ఆధ్వర్యంలో అలాగే నడిగడ్డ తండ మియాపూర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ గారు రవి గౌడ్ శ్రీను రవీందర్ నాయక్ సిద్ధూ శ్రీధర్ రాము రవీందర్ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముద్దగౌని లక్ష్మ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ - మెట్టు రవీందర్ గౌడ్





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** నాగోల్ డివిజన్ కృషినగర్ కాలనీలో అక్షర స్కూల్ గ్రౌండ్స్ నందు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమును నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు రవీందర్ గౌడ్ అద్వర్యంలో ఈ పోటీలకు అధిక సంఖ్యలో మహిళలు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా బి ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ విచ్చేసి గెలుపొందిన వారికి మరియు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్. సహదేవ్ గౌడ్, ఎన్. సతీష్ గౌడ్, శ్రీనివాస చారి, ఎన్. రాఘవేంద్ర గౌడ్, కె. బాలేందర్, చిట్టిబాబు, భద్ర ప్రసాద్, వెంకటేష్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల కోసం ఆర్థికసహాయం



**తాండూరు జనవరి 10 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన పెద్దెముల్ చంద్రయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు, బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ రూ 3వేల ఆర్థిక సహాయాన్ని గ్రామస్తులు కోతి గోపాల్ ద్వారా మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుఃఖ సమయంలో ఆ కుటుంబానికి అండగా ఉండి సహాయం చేసేందుకు మరింత మంది ముందుకు రావాలని సూచించారు. కుటుంబ సభ్యులతో పాటు గ్రామానికి చెందిన రాజయ్య, కుర్వ సురేష్, ఈడిగి రాజు, మల్లేష్, బైండ్ల సాయప్ప, పెద్దెముల్ వెంకటయ్య, వసంత్ నాయక్, పెద్దెముల్ సురేష్, అశోక్, పి గోపాల్ తదితరులు ఉన్నారు.

# యాంటీ మలేరియా సిబ్బందికి భద్రతా కిట్ల పంపిణీ





**బోయినపల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ బోర్డు న్యూ బోయినపల్లి సర్కిల్ కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న యాంటీ మలేరియా సిబ్బందికి ప్రముఖ సంఘ సేవకులు గౌతమ్ జైన్ కుమార్తె దిశా జైన్ ఆధ్వర్యంలో భద్రతా సామగ్రి కిట్లను పంపిణీ చేశారు.షూస్, మాస్కులు, హ్యాండ్ గ్లౌజస్, జర్కిన్స్‌తో కూడిన ఈ కిట్ల పంపిణీ కార్యక్రమం శనివారం సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై సిబ్బందికి కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే సామాజిక సేవ కార్యక్రమాల్లో దిశా జైన్ చురుకుగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భరత్ సింగ్‌హీ, శానిటేషన్ దఫేదార్లు విజయ్‌కుమార్, రామకృష్ణ, ఎం.ఆర్. రాజు, సాయిబాబా యాదవ్, నర్సింహా, టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ సిబ్బందికి ఉచిత వైద్య పరీక్షలు



**బోయిన్ పల్లి.జనవరి10 (ప్రజా జ్యోతి) :** న్యూ వాసవి నగర్, కారా?నాలోని ఉమెన్ కేర్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో శనివారం మహిళా పోలీస్ అధికారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ సుప్రియా మారిపల్లి, ఆమె భర్త ఆనంద్ మారిపల్లి సంయుక్తంగా నిర్వహించారు. త్రిముల్ఘేరి డివిజన్ పరిధిలోని కారా?నా, త్రిముల్ఘేరి, బొల్లారం పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారులకు ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా పలు ఆరోగ్య పరీక్షలు చేశారు.ఈ శిబిరంలో బోన్ మినరల్ డెన్సిటీ, విటమిన్ డీ పరీక్ష, రక్తపోటు , బాడీ మాస్ ఇండెక్స్ పరీక్షలతో పాటు నిపుణులైన వైద్యుల ద్వారా సంపూర్ణ వైద్య సంప్రదింపులు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందజేశారు.ఈ కార్యక్రమాన్ని సందర్శించిన త్రిముల్ఘేరి డివిజన్ ఏసీపీ రమేష్, బొల్లారం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, త్రిముల్ఘేరి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, కారా?నా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ అనురాధ డాక్టర్ సుప్రియా మారిపల్లి, ఆనంద్ మారిపల్లి దంపతులు మహిళా పోలీస్ అధికారుల ఆరోగ్య సంరక్షణ కోసం చేపట్టిన సేవలను అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మహిళా పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.

# టై హైదరాబాద్‌లో ఆవిష్కృతమైన కన్వల్ రేఖి రచించిన పుస్తకం ది గ్రౌండ్‌బ్రేకర్

- ఈ యన టై సహ-వ్యవస్థాపకుడు, సిలికాన్ వ్యాలీకి చెందిన ప్రముఖ పయనీర్
- ఎంట్రప్రెన్యూర్‌షిప్, లీడర్‌షిప్, ఇంపాక్ట్! అంశంపై ప్రత్యేక సదస్సు జరిగింది
- నిజామాబాద్‌లో కన్వల్ రేఖి రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ సెంటర్ ప్రారంభం




**శేరిలింగంపల్లి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** టై ఈ హైదరాబాద్ శనివారం ఉదయం ఎంట్రప్రెన్యూర్‌షిప్, లీడర్‌షిప్, ఇంపాక్ట్! అనే శీర్షికతో ప్రేరణాత్మకమైన ప్రత్యేక సదస్సును నిర్వహించింది. ఈ కార్యక్రమంలో టై ఈ సహ-వ్యవస్థాపకుడు, సిలికాన్ వ్యాలీకి చెందిన ప్రముఖ పయనీర్ కన్వల్ రేఖి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన రచించిన ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పుస్తకం ది గ్రౌండ్‌బ్రేకర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని మాదాపూర్ లో గల్ సత్త్వ నాలెడ్జ్ సిటీలో ఉన్న ది క్వోరమ్ వేదికగా జరిగింది.టై ఈ హైదరాబాద్ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మురళి కాకర్ల ఈ పుస్తకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు.పుస్తక ఆవిష్కరణ అనంతరం కన్వల్ రేఖి పుస్తక ప్రతులపై సంతకాలు చేసి, హాజరైన అతిథులతో అనౌపచారికంగా ముచ్చటిస్తూ తన జీవిత ప్రయాణానికి సంబంధించిన అనుభవాలు, అవగాహనలను పంచుకున్నారు.టై హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు అనేక మంది ఎంట్రప్రెన్యూర్లు, వ్యాపార నాయకులు, స్టార్టప్ ఎకోసిస్టమ్ ప్రతినిధులు హాజరై, ఆవిష్కరణ, నాయకత్వం, దీర్ఘకాలిక ప్రభావం వంటి అంశాలపై సార్థకమైన చర్చలో పాల్గొన్నారు.ది గ్రౌండ్‌బ్రేకర్ పుస్తకంలో పొందుపరిచిన తన అసాధారణ వ్యాపార ప్రయాణంలోని కథలు,పాఠాలను కన్వల్ రేఖి ఈ సందర్భంగా పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, ఇటీవల తాను నిజామాబాద్‌లో కన్వల్ రేఖి రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్ సెంటర్‌ను ప్రారంభించినట్లు రేఖి తెలిపారు. నిజామాబాద్‌లో తన అనుభవాలను పంచుకుంటూ రేఖి మాట్లాడుతూ...అక్కడ నేను అనేక మంది గ్రామీణ యువ ఎంట్రప్రెన్యూర్లను కలిశాను. ఆలోచనల్లో గానీ,అమలు సామర్థ్యంలో గానీ వారు ఏమాత్రం తక్కువ కాదు.భారతదేశం గ్రామాల్లోనే ఉంది, గ్రామీణ భారతంలో ప్రతిభ అపారంగా ఉంది అని అన్నారు.పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా బలమైన ఎంట్రప్రెన్యూర్ ఎకోసిస్టమ్‌లను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.ఈ సందర్భంగా రేఖి భారతదేశ విధాన చరిత్రలోని ఒక కీలక ఘట్టాన్ని గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ఐటి రంగమే భారతదేశ భవిష్యత్తు అని పేర్కొన్నప్పుడు, ముందుగా టెలికమ్యూనికేషన్ మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని తాను భిన్నాభిప్రాయం వ్యక్తం చేశానని తెలిపారు.మొదట్లో ఈ ఆలోచనకు కొంత బ్యూరోక్రటిక్ వ్యతిరేకత ఎదురైనా,వాజపేయి ఆ ప్రతిపాదనను పూర్తిగా ఆమోదించారని,ఆ నిర్ణయం దేశానికి విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిందని రేఖి అన్నారు.




## చైనా మాంజ వాడొద్దు ప్రాణం మీదికి తెచ్చుకోవద్దు

### మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి

**మేడిపల్లి జనవరి 10 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజలకు రాబోవు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు. ఎస్సై మాట్లాడుతూ పతంగి ఎగురవేసేటప్పుడు నిషేధిత చైనా మాంజా వాడి ప్రాణాలపైకి తెచ్చుకోకూడదని అన్నారు. మాంజా అమ్మిన వారిపై కొన్న వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ మాంజా వల్ల రోడ్లపై, కరెంట్ స్తంభాలపై, బ్రిడ్జిలపై, చిక్కుకోవడం వల్ల పక్షులు, వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. వాటిని విక్రయించిన విక్రయదారులకు కఠిన చర్యలు తప్పమన్నారు.

## వసంత పంచమి కరపత్రిక ఆవిష్కరణ



**జగిత్యాల టౌన్, జనవరి 10,ప్రజాజ్యోతి :** జగిత్యాల పట్టణ సమీపంలో జగిత్యాల అర్బన్ కాలనిలోని గుట్టపై సరస్వతి నగర్ లో వేంచేసి ఉన్న చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి ఆలయంలో 2026 జనవరి 23 శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి వేడుకల సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ వారిచే కరపత్రిక ఆవిష్కరించారు.తదుపరి అలయకమిటి వారు మాట్లాడుతూ వసంత పంచమి శుక్రవారం రోజున ఉదయం అమ్మవారికి అభిషేకం, హెూమము, అక్షరాభ్యాసంలు,అన్నప్రాసన కార్యక్రమంలు జరుపబడును కావున ఆలయంలో జరిగే ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనవాలిసిందిగా కమిటీ సభ్యులు కోరారు.

## గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**జగిత్యాల టౌన్, జనవరి 10,ప్రజాజ్యోతి :** జగిత్యాల పట్టణం చిలక వాడలో గల గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్‌లో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని పండుగ సందడిని సృష్టించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, రైతుల ప్రాముఖ్యతను చాటిచెప్పే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు,ఐక్యత, ఆనందాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. అలాగే గాలిపటాలు ఎగరేసేటప్పుడు విద్యార్థులు తప్పనిసరిగా భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, నైలాన్ లేదా చైనా మాంజా వాడకూడ దని, పక్షులు,మనుషులకు హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ ముందస్తు సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బందిని కరస్పాండెంట్ అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ పాలకవర్గానికి ఘన సన్మానం



**కథలాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని తకళ్ళపెల్లి పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పంచాయతీ పాలకవర్గాన్ని మైనార్టీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం గ్రామంలోని మైనార్టీ సంఘం భవనంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ రాజగంగారం మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసాడి గంగాధర్, వార్డు మెంబర్లు లింగం గౌడ్, మొహమ్మద్ ఇర్ఫాన్, మైనార్టీ కమ్యూనిటీ సభ్యులు ముజీబ్, ముబీన్, రాహుఫ్, అంజీద్, చంద్, సలీం, షాఫీ, మదర్,హుసేన్ మియా, ఇస్మాయిల్, సాజీద్, మొఖిద్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు - ఎస్ఐ నవీన్ కుమార్



**కథలాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి):** చైనా మాంజా విక్రయించిన.. వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ వేడుకలు సమీపిస్తున్న సందర్భంగా ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని గాలిపటాలను చైనా మంజా (నైలాన్ దారంతో తయారైన మంజా) వినియోగం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పక్షులు, చిన్నారులకు చైనా మంజా కారణంగా గాయాలు, ప్రాణనష్టం జరుగుతున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. నిషేధం ఉన్న చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా, నిల్వ చేసినా, రవాణా చేసినా వారిపై కేసులు నమోదు చేస్తామని ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.



## రాచర్ల గొల్లపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభం

గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్.... **ఎల్లారెడ్డిపేట జనవరి 10(ప్రజాజ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి శనివారము ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పాలకవర్గం ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 20వేల రూపాయలు ,రెండో బహుమతి పదివేల రూపాయలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ,మ్యాన్ ఆఫ్ ది సిరీస్, ఉంటాయని క్రికెట్ పోటీ నిర్వాహకులుగా తీగల ప్రకాష్ గౌడ్ ,మహమ్మద్ జబార్, సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పింజర్ల దేవయ్య, దాసరి గణేష్ ,రాజిరెడ్డి, రాజు, పరశురాములు గౌడ్ ,ఆది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టనుసారంగా రోడ్డు మీద ఇసుకా కుప్పలు కుప్పలుగా!

### - వీణవంక మండలం కొండపాక గ్రామంలో అక్రమ ఇసుక నిల్వలు



**వీణవంక, జనవరి 10, (ప్రజాజ్యోతి) :** వీణవంక మండలం కొండపాక గ్రామంలో ప్రధాన రహదారులపై అనుమతి లేకుండా ఇసుకను కుప్పలు కుప్పలుగా నిల్వ చేయడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. గ్రామాల మధ్య రోడ్లపై, నివాస ప్రాంతాలకు సమీపంలో ఇసుక వేయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ధూళి కారణంగా ప్రజలకు శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను వెంటనే తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి రహదారి భద్రతను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.


## జగిత్యాల వెలమ సంక్షమ మండలి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**జగిత్యాల టౌన్,జనవరి 10,ప్రజాజ్యోతి :** జగిత్యాల వెలమ సంక్షమ మండలి వారి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి సుమారు 300 మంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. తదుపరి భోగి మంటల కార్యక్రమాన్నీ నిర్వహించారు ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో సీనియర్ విభాగంలో యాచమనేని పవిత్ర, అయిల్నేని కవిత, అల్లాల మానస ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచారు.జూనియర్స్ విభాగంలో సురభి లాస్య,కనపర్తి సాయి శ్రీజ, దన్నపునేని ప్రగ్నిక సబ్ జూనియర్స్ విభాగంలో నర్నేని ఆరోహిణి, తూకుంట్ల సమన్విక, బోయినపల్లి జాన్వీ ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచారు.ఈ కార్యక్రమంలో వెలుమ సంఘము అధ్యక్షులు అయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు, ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు, సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు, ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు,తాండ్ర అనిల్ రావు,యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్,పునుగోటి సురేందర్ రావు, మహిళా సభ్యులు బోయినపల్లి హరిప్రియ,అయిల్నేని శ్రీలత సలహా మండలి సభ్యులు, వొద్దినేని పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రామచంద్రరావు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అఖిల బ్రాహ్మణ సేవా సంఘ నూతన సంవత్సర కాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్,జనవరి10,ప్రజాజ్యోతి :** జగిత్యాల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం సంబంధించిన క్యాలెండర్ ని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పొలాస ధర్మపురి కొండగట్టు అయ్య వారిచే మొదటి నుంచి అనుబంధం ఉన్నదని అన్నారు తమ ఇంటి నుండి బ్రాహ్మణ వాడ ప్రారంభమవుతుందని శ్రీరామ మందిరంలో కొంత భాగం శిథిలం కాగా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రభుత్వం దాతల సహకారం చే ధ్యాన మందిరం నిర్మించుకోవడం జరిగిందని గుర్తు చేశారు.నిర్మాణానికి సహకరించిన దాతలకు అధికారులకు తిరుమల తిరుపతి దేవస్థానం వారికి ఈ సందర్భంగా సహకార అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.సర్వేజనా సుఖినోభవంతు అని ప్రతినిత్యం ఆశీస్సులు అందజేసే బ్రాహ్మణ పెద్దల ఆశీస్సులు తనకు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ ప్రతినిధులు సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ, మోతే ఉమాకాంత్ శర్మ, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ, సిరిసిల్ల రఘుపతి శర్మ, గోవర్ధన్ శర్మ, శ్రీధర్ గణపతి, చాకుంట వేణు మాధవరావు మాధవరావు, మెట్ట కిరణ్, సిరిసిల్ల పార్థసారథి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఇన్స్పైర్ మానక్ ప్రదర్శనకు జగిత్యాల జిల్లా విద్యార్థుల ఎంపిక





**జగిత్యాల టౌన్, జనవరి 10,ప్రజాజ్యోతి :** కామారెడ్డి లోని విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో జనవరి 7 నుండి 9 వరకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్స్ లలో మన జిల్లా నుండి పాల్గొన్న విద్యార్థులు వినూత్న ఆలోచనలతో మన చుట్టూ ఉన్న సమస్యలకు సృజనాత్మకమైన పరిష్కారాలను ప్రదర్శించి న్యాయ నిర్ణేతలచే భేష్ అనిపించుకుని జాతీయ స్థాయి ఇన్స్పైర్ మానక్ పోటీలకు జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు ,జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్ల నుండి ఎస్.హిమనీ, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మెట్పల్లి నుండి వి.వాగ్దేవి, కె జి.ఆర్.ఉన్నత పాఠశాల జగిత్యాల నుండి నబీరా అజీన్ ఎంపికయ్యారు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న తాటిపల్లి రెసిడెన్షియల్ విద్యార్థిని ఎ లక్ష్య మూడవ బహుమతి సొంతం చేసుకున్నది.మన విద్యార్థుల ప్రదర్శించిన వినూత్న పరికరాలు, ఆలోచనలు సందర్శకులను, న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నాయని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు.టీచర్ ఎగ్జిబిట్స్ నుండి మన జిల్లా రాయికల్ మండలం, మండల ప్రాథమిక పాఠశాల ,కుమ్మరిపల్లి నుండి పాల్గొన్న ఉపాధ్యాయుడు అభయ్ రాజ్ ప్రదర్శించిన టి.ఎల్.ఎం.న్యాయనిర్ణేతలు మెచ్చి దక్షణ భారత సైన్స్ ప్రదర్శనకు ఎంపికచేశారు.రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్స్ నుండి జాతీయ స్థాయి కి ఎంపికయిన విద్యార్థులను దక్షణ భారత విజ్ఞాన ప్రదర్శన కీలు ఎంపికైన వారిని జిల్లా విద్యాధికారి కె.రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ కోరుట్ల మెట్పల్లి మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు గంగాధర్, కనకతారలు అభినందించారు.

## చైనా మాంజా విక్రయాలపై పోలీసుల విస్తృత తనిఖీలు



**సుల్తానాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి, వివిధ దుకాణాల్లో చైనా మాంజా విక్రయం జరుగుతోందా లేదా అన్న దానిపై పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతి ప్రమాద కరమైన చైనా మాంజా కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గాలిపటాలు ఎగురవేసే సమయంలో చైనా మాంజా వల్ల పలువురికి తీవ్ర గాయాలు అవుతున్నాయని పేర్కొన్నారు. కొన్నిసార్లు చేతులు తెగిపోవడం, తెగిపోయిన మాంజా రోడ్లపై పడిపోవడంతో వాహనదారులు, పాదచారులకు తగిలి తీవ్ర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ఈ ఘటనల్లో ప్రాణనష్టం కూడా సంభవించినట్లు తెలిపారు. ఇలాంటి ప్రమాదాల నివారణకు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మాంజాను విక్రయించవద్దని, నిబంధనలు అతిక్రమించి విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మాంజాను వినియోగించకుండా సాధారణ గాలిపటాలను మాత్రమే ఎగురవేయాలని సూచించారు. ఒకరి ఆనందం మరొకరికి విషాదంగా మారకూడదని, అందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. సురక్షత వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో ఎస్సై చంద్రకుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ర తిరుపతి రెడ్డి మాతృమూర్తి మృతి

### - నివాళులు అర్పించిన వొడితల ప్రణవ్



**వీణవంక, జనవరి 10, (ప్రజాజ్యోతి) :** వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన కర్ర తిరుపతి రెడ్డి మాతృమూర్తి శనివారం ఉదయం మరణించగా, వారి భౌతికకాయానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టసమయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ పై బిజెపి జెండా ఎగురాలి



**వేములవాడ, జనవరి, 10 (ప్రజాజ్యోతి) :** వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల పై బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ అధ్వర్యంలో సమావేశం పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డవేయిన గోపి, బిజెపి నేతలు ప్రతాప రామకృష్ణ, డా. వికాస్ రావు వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలి రాజన్న ఆలయ అభివృద్ధి ఏమేరకు జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలిరొటేషన్ పద్ధతి ద్వారా శాస్త్రీయంగా వార్డులను అదేవిధంగా రిజర్వేషన్లను ఏలాంటి ఒత్తిడి లేకుండా శాస్త్రీయంగా చేయాలీఅమృత్ పథకం ద్వారా మున్సిపల్ కేంద్రం నిధులు వస్తాయని చెప్పారు

# సూర్యాపేట తరలివెళ్లిన ఉద్యమకారులు



**నేలకొండపల్లి, జనవరి 10 ప్రజా జ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల ను పరిష్కరించాలని చేపట్టిన చలో సూర్యాపేట కు నేలకొండపల్లి మండలం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. సూర్యాపేట లో జరిగే బహిరంగ సభ కు శనివారం మండల కేంద్రంలో వాహన ర్యాలీ ని తెలంగాణ ఉ ద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉద్యమకారుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సంక్షమ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం ను సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యమకారులకు స్థలం ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డె జగన్, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, మేకల వెంకటేశ్వర్లు, కాకామాను' మల్లిఖార్జునరావు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి
# చేసే బాధ్యత పాలకుల పై ఉంది

– నూతన పాలకవర్గంను సన్మానించిన రిటైడ్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి



**నేలకొండపల్లి, జనవరి 10 ప్రజా జ్యోతి:** గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసే బాధ్యత నూతన పాలకవర్గం పై ఉందని రిటైడ్ ఎస్.పి. డి.ఉ దయ్కుమార్రెడ్డి సూచించారు. మండలం లోని రామచంద్రాపురంలో నూతన పాలకవర్గం ను శనివారం సన్మాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. .పంచాయతీలో ఉన్న వనరులను వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పాలకులు చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాభివృద్ధిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప... తరువతా గ్రామం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. తాను ఎక్కడ ఉన్నా... తన సొంత గ్రామం కోసం అభివృద్ధి లో భాగస్వామ్యులు గా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుడ్డెల పవన్కుమార్, ఉప సర్పంచ్ పల్లెబోయిన మమత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడులు..ఇరువురు పై కేసు నమోదు..



**నేలకొండపల్లి, జనవరి 10 ప్రజా జ్యోతి:** ఎక్సైజ్ సర్కిల్ లో అధికారులు జరిపిన దాడులలో ఇరువురు పై కేసు నమోదు చేశారు. నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ ఎస్.రమేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉ న్నాయి. నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లోని శంకరగిరితండా లో శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 10 లీటర్ల సారా, 1 స్కూటీ, 1 మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురు పై కేసు నమోదు చేశారు. వారిలో సూర్యాపేట జిల్లా, మోతె మండలం కు చెందిన వెంకటరమణ అనే బెల్లం వ్యాపారీ పరారీలో ఉ న్నారు. పార్వతి అనే మహిళ ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ సుంకరి రమేష్ మాట్లాడారు.....ఎక్సైజ్ అధికారులు అక్రమరవాణాదారులను పట్టుకోవటానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొంత మంది సోషల్ మీడియా, కొన్ని పత్రికలలో తమకు వ్యతిరేకంగా వార్తలు వ్రాయటం దురదృష్టకరమన్నారు. ఈ దాడులలో ఎస్సై లత, సిబ్బంది శ్రీనివాస్, సంపూర్ణ, బలరాం, వినిత్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో సంక్రాంతి సందడి






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ముందుగా ఈ కార్యక్రమం భోగి మంటలు వేసి ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు రంగవల్లుల పోటీ నిర్వహించారు.విద్యార్థినులు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి, రంగులతో అలంకరించారు.విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు.అలాగే పిల్లలకు గాలి పటాలు ఎగరవేయడంలో పోటీలు నిర్వహించి, విజేతలుగా నిలిచిన పిల్లలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భోగి, సంక్రాంతి, కనుమ పండుగల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ,రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న,ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ హాస్పిటల్స్‌బి స్కానింగ్
# సెంటర్లను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ఓ







**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 10, ప్రజా జ్యోతి** పాల్వంచ పట్టణంలోని శ్రీ గణేష్ నర్సింగ్ హోమ్, పద్మావతి స్కానింగ్ సెంటర్, శ్రీరక్ష హాస్పిటల్ , స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం రాథోడ్ శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన హాస్పిటల్స్ లో, స్కానింగ్ సెంటర్లలో ని రికార్డులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా స్కానింగ్లు చేసిన యెడల లింగ నిర్ధారణ నిషేధ చట్టం కింద శిక్ష అర్హులు అవుతారని అన్నారు, . కావున రిఫరల్ స్లిప్పు ఉన్నవారికి మాత్రమే స్కానింగ్లు చేయాలని సూచించారు, ఆసుపత్రిని లోని వార్డులను, ఆపరేషన్ థియేటర్లను ,రక్త పరీక్ష కేంద్రాలను కూడా సందర్శించి వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో నాగలక్ష్మ, హెచ్ ఓ భద్రు, పాల్గొన్నారు.

# పాత్రికేయ విలువలకు నిలువెత్తు ప్రతీక టీకే లక్ష్మణ రావు

– టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జర్నలిస్టుల గౌరవం,హక్కులు,సంక్షమం కోసం జీవితాంతం పోరాడిన సీనియర్ పాత్రికేయుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టీ.కే. లక్ష్మణ రావు సంస్మరణ సభను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ -- హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.సభ ప్రారంభంలో లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ లు మాట్లాడుతూ, లక్ష్మణ రావు మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పోరాట పటిమ టిడబ్ల్యూజేఎఫ్‌కు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.ఉదయం, వార్త, సాక్ష వంటి ప్రధాన పత్రికల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడిగా లక్ష్మణ రావు చిన్న--పెద్ద తేడా లేకుండా అందరితో స్నేహంగా మెలిగేవారని వక్తలు గుర్తు చేశారు.తెలుగు భాషపై అపారమైన పట్టు, వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా చిరునవ్వుతో వ్యవహరించే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతలని కొనియాడారు.జర్నలిస్ట్ ఫెడరేషన్ స్థాపనలో ఆయన పోషించిన పాత్ర రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు.ఈ సంతాపసభలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు గంటెల కుమార్,టీబీజేఏ నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొదుమూరి భద్రయ్య, నగర కార్యవర్గ సభ్యుడు చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొని టీ.కే. లక్ష్మణ రావుకు ఘనంగా నివాళులర్పించారు.

## బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు
# 2026 అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

– హైదరాబాద్ బీట్స్ పిలాని గ్లోబల్ సమ్మిట్‌లో అలుమ్ని అచీవర్స్ అవార్డును జిల్లా కలెక్టర్‌కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ (ౕూూూ)-- 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్ 2026 (ౕూూూ) ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత,ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్,పరిశ్రమలు,వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు.యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది.దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది.విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని అందిస్తున్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరం







**కొత్తగూడెం సింగరేణి, జనవరి 10 - ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డి.కృష్ణ భాస్కర్, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు, సిఅబశ్రీశ్రీఎంఅబశ్రీశ్రీఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ సూచనల మేరకు సింగరేణి సంస్థలో పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యుల సంక్షమం లో భాగముగా వారి కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో చెవి, ముక్కు మరియు గొంతు సమస్యలు గల వారి కొరకు మా ఈఅబశ్రీశ్రీఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, హైద్రాబాద్ వారిచే శనివారం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు ప్రత్యేక మెగా ఈఅబశ్రీశ్రీఎన్‌టి, నవజాత శిశువుల వినికిడి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎం.ఉష హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సంధర్భముగా ఎం.ఉష మాట్లాడుతూ... సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని సింగరేణి లో పనిచేసే ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలనే ఉద్దేశం తో ఉద్యోగులు హైద్రాబాద్ కు వెళ్ళే అవసరం లేకుండా వారి సౌలభ్యం కొరకు హైద్రాబాద్ లో గల అన్నీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల వారిచే మన సింగరేణి ఆసుపత్రులలోనే వైద్యం అందిస్తున్నామని, అందులో భాగముగా ఈ రోజు మా ఈఅబశ్రీశ్రీఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారిచే ప్రత్యేక మెగా ఈఅబశ్రీశ్రీఎన్‌టి మరియు నవజాత శిశువుల వినికిడి పరీక్ష వైద్య శిబిరం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అదే విధముగా ప్రతీ రెండవ మరియు నాలుగవ ఆదివారం నాడు సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను నిర్వహించు కుంటున్నామని, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, రిటైర్డ్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరైన మొత్తం 85 మందికి నిష్ణాతులైన మా ఈఅబశ్రీశ్రీఎన్‌టి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సిబ్బంధి చే అధునాతన ఆడియోమెట్రి మరియు నియోనేటల్ స్క్రినింగ్ పరికరాలచే చెవి, ముక్కు, గొంతు పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీమతి ఎం.ఉష, డి లు ఓ.కాళేశ్వర రావు, కే.ఎస్.విశ్వమేధి, ఈఅబశ్రీశ్రీఎన్‌టి స్పెషలిస్ట్ శ్రీ ఎం.శశికిరణ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత, మా ఈఅబశ్రీశ్రీఎన్‌టి ఆసుపత్రి సిబ్బంది, మెయిన్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాల భాగంగా
# ఆదివారం శ్రీ గోదాదేవి అమ్మవారి కూడార్లై ఉత్సవం

– అన్నపురెడ్డిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తి వైభవం



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 12, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం గం.10.00లకు శ్రీ గోదాదేవి అమ్మవారి కూడార్లై ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 108 గంగళములతో పాయసం నివేదనను అమ్మవారికి సమర్పించనున్నారు. ధనుర్మాసంలో కూడార్లై ఉత్సవానికి విశేష ప్రాధాన్యం ఉండటంతో ఆలయం భక్తులతో కిటకిటలాడనుంది. శ్రీ గోదాదేవి అమ్మవారి అనుగ్రహంతో భక్తులకు సుఖశాంతులు, ఐశ్వర్యం కలుగుతాయని ఆలయ పురోహితులు తెలిపారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ధనుర్మాస ఉత్సవాల ద్వారా అన్నపురెడ్డిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఆధ్యాత్మిక కేంద్రముగా మరింత ఖ్యాతిని సంపాదించుకుంటున్నదని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# రోడ్డు పోశారు సైడుమరవ మరిచారు

**ఖమ్మం - వైరా జనవరి 10 ప్రజా జ్యోతి** వైరా రింగ్ రోడ్డు సెంటర్ నుండి ప్రాజెక్టు కుడికాలవ వరకు గత ఏడాదిలో కోటి నిధులతో సెంట్రల్ లైటింగ్ నిర్మాణంతోపాటు 30 అడుగుల వెడల్పుతో సి సి రోడ్డు పోశారు. అయితే సైడు మరవ పోయాల్సి ఉంది, నెలలు గడుస్తున్న, మరవ పోయక పోవటంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిజానికి ఈ రోడ్డు వంద గొలుసుల వైశాల్యం ఉంది. అంటే 77 అడుగుల వెడల్పుతో నిర్మించాల్సిన రోడ్డుని, ఆక్రమణ దారులను ఖాళీ చేయించలేక, అనేక రాజకీయ పరిణామాలతో 30 అడుగులకు కుదించి ఇరుకు రోడ్డు పోసిన విషయం తెలిసిందే, అప్పట్లో రోడ్డు వెడల్పు విషయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు జరిగాయి. అయినప్పటికీ 30 అడుగులలోనే రోడ్డు పోయడం జరిగింది. వెసిన రోడ్డుకైనా, అధికారులు ఇరువైపులా మరవ పోయించాలని, ప్రజలు కోరుతున్నారు.



# ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు

**నంగునూర్ జనవరి 10 (ప్రజా జ్యోతి):-** కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలను శనివారం నాడు మండల కేంద్రమైన నంగునూరులో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నంగనూరులోని



బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఒకరు ఒకరు తినిపించుకొని స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయం గా పని చేస్తున్న నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అన్నారు ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లె సర్పంచ్ ముక్కెర లింగం అర్చన సత్తయ్య ఎనగందల యాదగిరి చెలికాని యాదగిరి గౌరబోయిన సంపత్ రాగుల నాగరాజు శ్రీనివాస్ మహేందర్ రెడ్డి నితిన్ సాంబయ్య విక్రం రెడ్డి జైపాల్ రెడ్డి ముకారాం లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు చరిత్ర పుస్తకావిష్కరణ

**నంగునూరు,జనవరి 10(ప్రజా జ్యోతి):-** నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఔత్సాహిక చరిత్రకారుడు కొలిపాక శ్రీనివాస్ తన స్వగ్రామంలో పరిశోధించి నంగునూరు




చరిత్రను రాశారు.హానంగునూరు చరిత్ర పుస్తకాన్ని శనివారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో కొత్త తెలంగాణ చరిత్ర బృందంహానిర్వహించిన తెలంగాణ పునర్దర్శనం సభలోహాఈ పుస్తకావిష్కరణ జరిగింది. పురావస్తు శాఖ సంచాలకుడు కుతాడి అర్జున్ రావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, విశ్రాంత భూగర్భ శాస్త్రవేత్త చకిలం వేణుగోపాల రావు, మణికొండ వేదకుమార్, విశ్రాంత చరిత్ర అధ్యక్షులు(పుదుచ్చేరి) బద్దెల రాచంద్రా రెడ్డి, చరిత్రకారుడు వీరువంటి గోపాల కృష్ణ కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు పాల్గొన్న సభలో సుద్దాల అశోక్ తేజ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలిపాక శ్రీనివాస్ కృషిని అభినందించారు.

## డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**కొండపాక జనవరి 10 (ప్రజా జ్యోతి):-** సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గజ్వేల్ డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి శనివారం ఘనంగా



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. యువత క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షంచారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, డీవైఎఫ్ఐ నాయకులు, నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని టోర్నమెంట్‌కు ఉత్సాహాన్ని నింపారు.

## అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం

### సరిహద్దుల్లో చైనా మహిళ అరెస్ట్

**న్యూఢిల్లీ,జనవరి 10(ప్రజాజ్యోతి):** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్టు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. అయితే.. హువాజియా స్వస్థలం వివరాలు సహా ఆమె భారత పర్యటనకు గల ఉద్దేశమేంటో తెలుసుకునే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు.

# కొమురవెల్లి వీధుల్లో ఎమ్మెల్యే పల్లా పర్యటన

### సమస్యలపై అధికారులకు తక్షణ ఆదేశాలు

**కొమురవెల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి



ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కొమురవెల్లి గ్రామ సర్పంచ్ గొల్లపల్లి పద్మ ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం ఆయన గ్రామంలో గల్లీ గల్లీ తిరుగుతూ వార్డుల వారీగా ప్రజలను కలుసుకుని స్థానిక సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, ఈసారి యువతకు సర్పంచ్ పదవి అప్పగించిన గ్రామ ప్రజల నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో యువత మరింత చురుకుగా భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. గాంధీ చౌక్, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద ఉన్న మురికి కాలువ సమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పనులు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో సీసీ రోడ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని, కొమురవెల్లిని అన్ని వసతులతో కూడిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే శు



భాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గిసా బిక్షపతి, తాజా మాజీ జడ్పీటీసీ సిలువేరి సిద్ధప్ప, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం నర్సిములు గౌడ్, సార్ల కిష్టయ్య, గొల్లపల్లి కిష్టయ్య, ఏర్పుల మహేష్, తలారి కిషన్, పచ్చిమడ్ల స్వామి గౌడ్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ మాజీ చైర్మన్ స్వాములపల్లి కనకాచారి, మాజీ సర్పంచ్ పడగన్నగారి మల్లేశం, ఉప సర్పంచ్ పోతుగంటి శ్రీనివాస్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రమాద బీమా

భట్టి విక్రమార్క మల్లు ఈ కీలక వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసే క్రమంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం తమ కుటుంబ సభ్యులుగా భావిస్తుందని, అందుకే వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ భారీ బీమా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో ప్రభుత్వం ఇప్పటికే విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరిపిందని, ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా గత ప్రభుత్వం వదిలివెళ్లిన బకాయిలను సైతం ప్రతి నెలా క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ప్రమాద బీమా పథకమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం చూపుతున్న వేగం ఉద్యోగ వర్గాల్లో హర్షాన్ని కలిగిస్తోంది. గతంలోనే సింగరేణి, ట్రాన్స్‌కో, జెన్కో, ఎస్పీడీసీఎల్ , ఎన్పీడీసీఎల్ వంటి కీలక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమాను ప్రభుత్వం విజయవంతంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ చొరవతో ఇప్పటికే సింగరేణిలో పనిచేస్తున్న 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, విద్యుత్ సంస్థల్లోని 71,387 మంది ఉద్యోగులకు రక్షణ కవచం లభించింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని విభాగాల ఉద్యోగులకు కూడా ఈ 1.02 కోట్ల బీమాను వర్తింపజేయడం ద్వారా దేశంలోనే తెలంగాణను ఒక ఆదర్శ రాష్ట్రంగా నిలుపుతున్నామని భట్టి విక్రమార్క గర్వంగా ప్రకటించారు. ఈ బీమా పథకం ప్రమాదవశాత్తు ఏదైనా అనర్థం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# రాష్ట్రాల ద్రవ్యలోటు పరిమితి పెంచండి

ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి.
మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి.



మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్ఆర్‌బీఎం పరిమితుల నుంచి మినహాయించాలి. స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్‌ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి.
మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి.
మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు



కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

# కొమురవెల్లి ప్రీమియర్ లీగ్‌కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి

### బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా సంబరాలు

**కొమురవెల్లి, జనవరి 10 (ప్రజా జ్యోతి):** బీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొమురవెల్లి ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌కు జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలోని గురువన్నపేట, మర్రి ముత్యాల గ్రామాలకు చెందిన రెండు జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌కు ఎమ్మెల్యే టాస్ వేసి క్రీడాకారులతో కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కొమురవెల్లి మండలంలోని





అన్ని గ్రామాల సర్పంచులు, క్రీడాకారులు, మండల మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడా రంగాల్లో ముందుండాలని, వ్యాయామం ద్వారా అనేక ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు యోగా, వ్యాయామాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా బీఆర్ఆర్ ఫౌండేషన్ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న బీఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొంగు రాజేందర్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

కొల్లగొట్టారు.స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపిఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్వార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు. కైలాష్ మృతికి న్యాయం చేయాలని, హిందువులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వరుసగా రెండు రోజులనుంచి నిరసనలు కొనసాగుతున్నాయి.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967